www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -35 బుధవారం 20 మే 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## మళ్లీ పెట్రోల్, డీజిల్ బాదుడు

లీటరుకు 90పైసలు పెంపు




**న్యూఢిల్లీ : మే 19 (ప్రజా వినికిడి):** కేవలం ఐదు రోజుల వ్యవధిలోనే పెట్రోల్, డీజిల్ ధరలు మంగళవారం మరోసారి పెరిగాయి. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా అన్ని వేరియంట్లకూ లీటరుకు 90పైసలు చొప్పున పెంచారు. నాలుగేండ్ల విరామం తర్వాత ఈ నెల 15న లీటరుకు రూ.3 పెరిగినప్పటి నుంచి తాజా పెంపును కూడా కలుపుకుంటే మొత్తంగా రెండు ఇంధనాల రిటైల్ ధరలు రూ.3.90 చొప్పున పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరల పెంపును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, ప్రజలు ఆందోళనలు చేస్తున్నాడ పట్టించుకోకుండా ధరలను వరుసగా పెంచుకుం టూ పోవడంపై ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ప్రధాన నగరాలైన ఢిల్లీ,

మిగతా 2లో.

# పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ చేయాలి

ఉమ్మడి మహబూబ్‌నగర్ మంత్రులు, ఎమ్మెల్యేలతో సీఎం రేవంత్



**ప్రాజెక్టు పూర్తి కాకపోవడానికి భూసేకరణే ప్రధాన సమస్య**

**యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టు భూసేకరణ పూర్తి చేయాలి**

**నిధులకు ఢోకా లేకుండా చేస్తా.. పెండింగ్ బిల్లులూ చెల్లిస్తా**

**మంత్రులు, ఎమ్మెల్యేలు దగ్గరుండి మరీ పూర్తి చేయించాలి**

**రిజర్వాయర్లు, ప్రధాన కాల్వల భూసేకరణపై దృష్టిసారించాలి**

**భూ సేకరణ పూర్తి కాగానే ప్రాజెక్టు పనులను ప్రారంభించాలి**

**హైదరాబాద్, మే 19 (ప్రజా వినికిడి):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును ఈ టర్మ్‌లోనే పూర్తి చేస్తామని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి నిలిచిపోయిన భూ సేకరణ ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలందరూ పాలు పంచుకోవాలని, దగ్గరుండి మరీ పూర్తి చేయించాలని నిర్దేశించారు. భూసేకరణ పూర్తి కాగానే పనులు కూడా

మిగతా 2లో.

# వీధికుక్కలను తరలించాల్సిందే



## ఉపసంహరణకు సుప్రీంకోర్టు నో

**విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రాంగణాల నుంచి కుక్కలను తరలించాల్సిందే**

**గతంలో ఇచ్చిన ఉత్తర్వుల అమలును పర్యవేక్షించాలంటూ రాష్ట్రాలకు ఆదేశం**

**న్యూఢిల్లీ మే 19(ప్రజా వినికిడి):** బహిరంగ ప్రదేశాలు, వీధుల్లో సంచరించే కుక్కలను అక్కడి నుంచి తరలించాల్సిందేనని సుప్రీంకోర్టు మరోసారి తేల్చి చెప్పింది. కుక్కల దాడుల తీవ్రతను, ముఖ్యంగా పసిపిల్లలపై జరుగుతున్న దాడులను ఏమాత్రం విస్మరించలేమని తెలిపింది. వీటి ముప్పు లేకుండా జీవించే హక్కు పౌరులకు ఉందని నొక్కి చెప్పింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల తొలగింపునకు సంబంధించి 2025 నవంబర్‌లో తాము జారీ చేసిన ఆదేశాలను సవరించబోమని స్పష్టం చేసింది. జంతు హక్కుల కార్యకర్తలు దాఖలు పిటిషన్లు జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వీ

మిగతా 2లో.

## అదానీ రక్షణకే నార్వేకు మోదీ

రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు



2లో.

## నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్




**థానే : మే 19 (ప్రజా వినికిడి):** దేశవ్యాప్తంగా బుధవారం మెడికల్ షాపులు బంద్ కానున్నాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ఎఐఒసిడి) పిలుపు మేరకు 20న బంద్ పాటించనున్నట్లు పేర్కొన్నాయి. సుమారు 15 లక్షలకు పైగా కెమిస్టులు, డ్రగ్గిస్టులు ఈ బంద్ లో పాల్గొననున్నారు. ఆన్ లైన్ లో మందుల విక్రయాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నియంత్రించాలని, నకిలీ మందుల అమ్మకాలను నివారించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నట్లు

మిగతా 2లో.

## ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ కొత్త హెల్త్ స్కీమ్

**మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా “ఎంప్లాయిూ హెల్త్ కేర్ ట్రస్ట్“ ఏర్పాటు**

**అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ**

**కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను సమర్పించాలి**



2లో.

## ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం

**నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేశామన్న సత్యకుమార్**

**785 ప్రైవేట్ ఆసుపత్రులకు నిధులు అందాయని విడుదల**

**ఇప్పటి వరకు మొత్తం రూ. 5,556 కోట్లు విడుదల చేశామని వెల్లడి**

**అమరావతి మే 19 (ప్రజా వినికిడి):** ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సేవల బలోపేతం దిశగా కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం ప్రభుత్వం రూ. 919.13 కోట్లను విడుదల చేసినట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ విధానంలో భాగంగా ఈ నిధులను నేరుగా ఆసుపత్రుల ఖాతాల్లోకి జమ చేసినట్లు ఆయన వివరించారు. ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్



మిగతా 2లో.

# బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు

**బండి బగీరథ్ బెయిల్ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మాధవి దేవి**

**ఆమెను లక్ష్యం చేసుకుని సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు**

**తీవ్రంగా స్పందించిన ప్రభుత్వం.. సిట్ ఏర్పాటు**



2లో.

# ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

**రూ.1.10 కోట్ల నగదు, కేజీ బంగారం స్వాధీనం**

**హైదరాబాద్ వాటర్ బోర్డ్ జీఎం ఎస్.ఎల్. కుమార్ ఇళ్లపై ఏసీబీ దాడులు**

**మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారుల అంచనా**

**కుమార్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు**



2లో.



2లో.

# 2.69 కోట్లతో బీసీలు టాప్!

**గత ప్రభుత్వ హయాంలో జరిగిన కులగణన నివేదిక వెల్లడి**

**ఏపీ జనాభాలో 50.59 శాతంతో బీసీలదే ఆధిపత్యం**

**రాష్ట్ర మొత్తం జనాభా 5.31 కోట్లు.. పురుషుల కంటే మహిళలే ఎక్కువ -ఎస్సీలు 18.31%, ఓసీలు 23.53 శాతం,**

**ఎస్టీలు 5.86 శాతంగా నమోదు**

**శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 80.83 శాతం బీసీ జనాభా**

# పాలమూరు-రంగారెడ్డి భూసేకరణ చేయాలి

**మొదటిపేజీ తరువాయి**

చేపట్టాలని స్పష్టం చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో బీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్; మక్తల్- నారాయణపేట- కొడంగల్; కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకు అవసరమైన భూములను సేకరించే ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో మంగళవారం ఆయన ఎంసీహెచ్ఆర్డీలో ప్రాజెక్టులపై సమీక్షించారు. పాలమూరు- రంగారెడ్డికి సంబంధించి నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలను చర్చించారు. కొల్లాపూర్ నుంచి షాద్‌నగర్ వరకు నీటిని తీసుకెళ్లే ప్రధాన కాల్వలకు భూమిని సేకరించే ప్రక్రియ పెండింగ్‌లో పెట్టడమే ప్రధాన సమస్యగా గుర్తించారు. నియోజకవర్గాల వారీగా ఎక్కడెక్కడ భూమిని సేకరించాలి.. దానికి ఉన్న సమస్యలు ఏంటన్న దానిపై సమీక్ష చేశారు. ప్రాజెక్టుల పనులు సకాలంలో పూర్తికాకపోవడానికి భూసేకరణ జరగకపోవడమే ప్రధాన కారణమని, దీన్ని గుర్తించే కాంగ్రెస్ ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరంలో రూ.5 వేల కోట్లను ప్రత్యేకంగా ప్రాజెక్టుల భూసేకరణకు కేటాయించామని గుర్తు చేశారు. భూ సేకరణపై నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలు తనకు ఇవ్వాలని నిర్దేశించారు. ఆ సమావేశాలకు ఈఎన్‌సీలనూ పంపిస్తానని చెప్పారు. ప్రాజెక్టుల భూసేకరణను తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య అంశంగా తీసుకుందని, భూ సేకరణకు నిధుల విడుదలలో ఎటువంటి జాప్యమూ ఉండబోదని, పెండింగ్ బిల్లుల చెల్లింపులను కూడా పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని భరోసా ఇచ్చారు. కాంట్రాక్టులపై కాకుండా తొలుత రిజర్వాయర్లు, పంటలకు నీరందించే ప్రధాన కాల్వల భూ సేకరణపై దృష్టి పెట్టి పూర్తి చేస్తే ఆటంకాలు లేకుండా వేగంగా ప్రాజెక్టును పూర్తి చేయవచ్చని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. అలాగే, ఈ ప్రాజెక్టుకు 90 టీఎంసీల నికర జలాల కేటాయింపునకు కేంద్రాన్ని ఒప్పించే ప్రక్రియ కూడా కొనసాగుతుందని చెప్పినట్లు సమాచారం. ఇప్పటికే రాజీవ్ బీమా ఎత్తిపోతల పథకంలో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేశామని, కల్వకుర్తి పథకంలోనూ భూసేకరణకు నిధులు ఇచ్చామని తెలిపారు. మక్తల్- కొడంగల్ పథకంలో తొలుత భూములన్నీ సేకరించాకే టెండర్లు పిలిచి... పనులు చేపట్టాలని నిర్ణయించామని చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు. సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాజేశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. కాగా.. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు మంగళవారం మంత్రి ఉత్తమ్‌తోనూ ఉమ్మడి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గాల వారీగా భూసేకరణ సమస్యలపై ఈనెల 25, 26 తేదీల్లో స్థానికంగా సమావేశాలు నిర్వహించాలని ఆ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్ణయించారు. లోక్‌సభ నియోజక వర్గాల వారీగా వీటిని నిర్వహించనున్నారు. 25న మహబూబ్‌నగర్, 26న నాగర్ కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గాల వారీగా జరగనున్నాయి. సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ పాల్గొంటారు. జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలు సమావేశాలను నిర్వహించనున్నారు. భూ సేకరణ ప్రక్రియకు సంబంధించి ఈ సమావేశాల్లో పేపర్ వర్క్ పూర్తి చేసుకుని మరోమారు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ కానున్నారు.

# బండి బగీరథ్ కేసు.. మరో సిట్ ఏర్పాటు

మే 19 (ప్రజా వినికిడి):
తెలంగాణలో తీవ్ర రాజకీయ ప్రకంపనలు సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు, బండి భగీరథ్ పోక్సో కేసు వ్యవహారంలో మరో అత్యంత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు విచారణ జరుపుతున్న హైకోర్టు న్యాయమూర్తిపై సోషల్ మీడియా వేదికగా జరిగిన అనుచిత, అవమానకర ప్రచారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం.. దీనిపై సమగ్ర దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. జాయింట్ సీపీ శ్వేత ఆధ్వర్యంలో ఈ సిట్ పనిచేస్తుందని, న్యాయవ్యవస్థపై జరిగిన ఈ దుష్ప్రచార మూలాలను పూర్తిగా వెలికితీస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.
బండి భగీరథ్‌కు సంబంధించిన ముందస్తు బెయిల్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి. మాధవి దేవి వద్దకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో కొన్ని ఐటీ సెల్స్, సోషల్ మీడియా హ్యాండిల్స్ వేదికగా ఆమెను లక్ష్యంగా చేసుకుని కొన్ని అనుచిత పోస్టులను సర్క్యులేట్ చేశారు. బండి భగీరథ్‌కు గనుక ముందస్తు బెయిల్ మంజూరు చేస్తే, దానికి ప్రతిఫలంగా జస్టిస్ మాధవి దేవి భర్తకు బార్ కౌన్సిల్ చైర్మన్ పోస్ట్ ఇస్తారంటూ తీవ్ర ఆరోపణలతో కూడిన పోస్టులను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ వ్యవహారం న్యాయవ్యవస్థ వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. ఈ కేసు విచారణ ప్రారంభంలోనే జస్టిస్ మాధవి దేవి తనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చట్టప్రకారం విచారణ జరిపే న్యాయమూర్తుల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఇలాంటి పోస్టులు పెట్టడంపై దిగ్భ్రాంతి వ్యక్తమైంది. దీనిపై తెలంగాణ న్యాయమూర్తుల సంఘం నేతలు కూడా తీవ్రంగా స్పందించారు. ఈ ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా పోస్టులు పెట్టిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు.
న్యాయమూర్తుల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సోషల్ మీడియా దాడికి సంబంధించి ఇప్పటికే ప్రధాన నిందితుడైన దామోదర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న మరికొందరిపై కూడా కేసులు నమోదు చేశారు. జాయింట్ సీపీ శ్వేత నేతృత్వంలోని సిట్ బృందం ఇప్పుడు ఈ పోస్టుల వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు, ఏ ఐటీ సెల్స్ దీనిని వ్యాప్తి చేశాయనే కోణంలో లోతైన దర్యాప్తు ప్రారంభించింది.

# వీధికుక్కలను తరలించాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

అంజారియాలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కొట్టివేసింది. అలాగే తమ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది.
'బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కల సంచారం తీవ్ర ఆందోళనకరంగా మారింది. గౌరవప్రదమైన జీవన హక్కు అంటే కుక్కల దాడుల భయం లేకుండా స్వేచ్ఛగా జీవించే హక్కు కూడా. ఈ విషయంలో రాష్ట్రాలు కేవలం ప్రేక్షకుల్లా ఉండలేవు. దేశవ్యాప్తంగా పిల్లలు, వృద్ధులు, విదేశీ పర్యాటకులు కూడా వీధి కుక్కల దాడులకు గురవుతున్నారు. పిల్లలు, వృద్ధులు తమ శారీరక శక్తి లేదా అదృష్టం మీద ఆధారపడి బతకాల్సిన సమాజాన్ని రాజ్యాంగం ఊహించలేదు. వీధి కుక్కల జనాభాను అరికట్టేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలి' అని ధర్మాసనం పేర్కొంది.

**ప్రతి జిల్లాలో (జంతు జనన నియంత్రణ కేంద్రం**

భారత జంతు సంక్షేమ బోర్డు(ఏడబ్ల్యూ బీఐ) ఫ్రేమ్ వర్క్ నిబంధనలను కచ్చితంగా దేశంలోని అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తిస్థాయి జంతు జనన నియంత్రణ (ఏబీసీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రాల జనసాంద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైతే మరిన్ని ఏబీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా కోర్టు సూచించింది. అంతేకాకుండా జాతీయ రహదారులపై సంచరించే పశువుల సమస్యను కాలపరిమితిలో పరిష్కరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ సమస్యపై పర్యవేక్షణ, సమన్వయ వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించింది. వీధి పశువులను నియంత్రించేందుకు పనికిరాని పాత రవాణా వాహనాలను వినియోగించాలని ధర్మాసనం ఆదేశించింది.

**హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు**

వీధి కుక్కల నిర్వహణ సమస్యను ఇకపై దేశవ్యాప్తంగా ఉన్న సంబంధిత హైకోర్టులు పర్యవేక్షించాలని ఆదేశించింది. ఈ విషయంలో తమ ఆదేశాలను అమలు జరిగేలా చూసేందుకు అన్ని హైకోర్టులు సుమోటోగా విచారణ చేపట్టాలని పేర్కొంది. రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు ఆగస్టు 7లోపు తమ పరిధిలోని హైకోర్టులకు అమలు నివేదికలు సమర్పించాలని ఆదేశించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఇదే విధంగా నివేదిక సమర్పించాలని పేర్కొంది. దేశంలోని హైకోర్టులు నవంబర్ 17లోపు సమగ్ర అమలు నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. గతేడాది నవంబర్ 7న వీధి కుక్కల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ అంశంపై విచారణ చేపట్టింది. అప్పుడు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు విద్యాసంస్థలు, ఆస్పత్రులు, క్రీడా ప్రాంగణాలు, బస్‌స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి ప్రాంతాల నుంచి వీధి కుక్కలను తొలగించాలని ఆదేశించింది. పట్టుకున్న వీధి కుక్కలను మళ్లీ అదే ప్రాంతంలో వదలకూడదని కూడా స్పష్టం చేసింది. స్థానిక సంస్థలు వీధి కుక్కలను పట్టుకుని టీకాలు, శస్త్రచికిత్సలు చేసిన అనంతరం గుర్తించిన ఆశ్రయ కేంద్రాలకు తరలించాలని అప్పట్లో సుప్రీంకోర్టు ఆదేశించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల బెడదను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించి ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఆదేశాలకు దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది.

# 2.69 కోట్లతో బీసీలు టాప్!

## గత ప్రభుత్వ హయాంలో జరిగిన కులగణన నివేదిక వెల్లడి

**అమరావతి మే 19(ప్రజా వినికిడి):**
ఏపీలో గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన కులగణన నివేదిక తాజాగా బయటకు వచ్చింది. 2024 ఎన్నికలకు ముందు చేపట్టిన ఈ సర్వే వివరాలను అప్పటి ప్రభుత్వం అధికారికంగా విడుదల చేయలేదు. అయితే, ప్రస్తుతం బయటకు వచ్చిన ఈ గణాంకాల ప్రకారం రాష్ట్ర జనాభాలో సగానికి పైగా, అంటే 50.59 శాతం వెనుకబడిన తరగతుల (బీసీ) వారే ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఇది రాష్ట్ర సామాజిక, రాజకీయ సమీకరణాల్లో అత్యంత కీలకమైన అంశంగా మారింది.
నివేదిక ప్రకారం ఏపీ మొత్తం జనాభా 5,31,39,056 మంది కాగా, ఇందులో పురుషులు 2,63,60,353 మంది, మహిళలు 2,65,56,816 మంది ఉన్నారు. అంటే, పురుషుల కంటే మహిళలు 1.96 లక్షల మంది అధికంగా ఉన్నారు. మొత్తం జనాభాలో బీసీలు 2.69 కోట్లతో మొదటి స్థానంలో నిలవగా, 1.25 కోట్ల జనాభాతో అగ్రవర్ణాలు (ఓసీలు) 23.53 శాతంతో రెండో స్థానంలో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు) 97.32 లక్షల మంది (18.31 శాతం), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు) 31.16 లక్షల మంది (5.86 శాతం) ఉన్నారు. తమ కులాన్ని వెల్లడించని




వారు 8.75 లక్షల మంది (1.64 శాతం) ఉన్నట్లు సర్వేలో తేలింది.

**జిల్లాలవారీగా బీసీల ప్రాబల్యం**

రాష్ట్రంలో 138 బీసీ కులాలు ఉండగా, శాతం పరంగా చూస్తే శ్రీకాకుళం జిల్లాలో అత్యధికంగా 80.83 శాతం బీసీలు (19.29 లక్షలు) నివసిస్తున్నారు. ఆ తర్వాత విజయనగరం (76.55 శాతం), అనకాపల్లి (72.73 శాతం) జిల్లాలు ఉన్నాయి. జనాభా సంఖ్య పరంగా చూసినా శ్రీకాకుళం (19.29 లక్షలు) అగ్రస్థానంలో ఉండగా, కర్నూలు (18.85 లక్షలు), విశాఖపట్నం (15.48 లక్షలు) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో కేవలం 3.26 శాతం బీసీలు ఉన్నారు.

**ఎస్సీ, ఎస్టీ, ఓసీల గణాంకాలు**

ఎస్సీ జనాభా శాతం పరంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా 27.66 శాతంతో ముందుండగా, సంఖ్యాపరంగా తిరుపతి జిల్లాలో అత్యధికంగా 5.61 లక్షల మంది ఎస్సీలు ఉన్నారు. గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎస్టీ జనాభా 94.40 శాతంగా నమోదైంది. సంఖ్యాపరంగా కూడా ఇదే జిల్లాలో అత్యధికంగా 6.60 లక్షల మంది ఎస్టీలు ఉన్నారు. అత్యల్పంగా పశ్చిమ గోదావరి జిల్లాలో కేవలం 0.94 శాతం ఎస్టీలు ఉన్నారు. ఇక ఓసీల జనాభా సంఖ్యాపరంగా కడప జిల్లాలో అత్యధికంగా 7.80 లక్షల మంది ఉండగా, తూర్పుగోదావరి (7.61 లక్షలు), కాకినాడ (7.58 లక్షలు) జిల్లాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా 5,743 మంది ఓసీలు మాత్రమే ఉన్నారు. గత ప్రభుత్వం ఈ గణాంకాలను అధికారికంగా విడుదల చేయనప్పటికీ, ప్రస్తుతం బయటకు వచ్చిన ఈ వివరాలు రాష్ట్ర సామాజిక, రాజకీయ రంగాల్లో విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిన నేపథ్యంలో ఈ గణాంకాలకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

# ప్రైవేట్ ఆసుపత్రుల బకాయిల కోసం రూ. 919 కోట్లు విడుదల చేశాం

**మొదటిపేజీ తరువాయి**

సిస్టమ్స్ వెబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 785 ప్రైవేట్ ఆసుపత్రులకు ఈ నిధులు అందాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రైవేట్ ఆసుపత్రులకు మొత్తం రూ. 5,556 కోట్లను చెల్లించామని, బకాయిల చెల్లింపుల హామీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పునరుద్ఘాటించారు. దీనికి సంబంధించిన నివేదికను ట్రస్టు సీఈఓ చక్రధరబాబు మంత్రికి అందజేశారు.

# ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ కొత్త హెల్త్ స్కీమ్

## మెరుగైన వైద్య సేవల కోసం కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్" ఏర్పాటు

**హైదరాబాద్ మే 19 (ప్రజా వినికిడి):**
ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా "ఎంప్లాయీ హెల్త్ కేర్ ట్రస్ట్"ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా కనిపిస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించింది. ఆర్థిక శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగుల వివరాలను ఐఎఫ్ఎంఐఎస్-హెచ్ఆర్ పోర్టల్లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోగా సమాచారం నమోదు చేయాలని లేదంటే భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మళ్లీ పెట్రోల్, డీజిల్ బాదుడు

**మొదటిపేజీ తరువాయి**

ముంబయి, చెన్నైలతో పోల్చుకుంటే కోల్‌కతాలో వీటి ధరలు బాగా పెరిగాయి. కోల్‌కతాలో పెట్రోల్ 96పైసలు పెరిగి లీటరు రూ.109.70కి చేరుకుంది. డీజిల్ 94పైసలు పెరిగి లీటరు రూ.96.07కి చేరింది. తాజా పెంపుతో ఢిల్లీలో ప్రస్తుతం లీటరు పెట్రోల్ ధర రూ.98.64గా వుండగా, డీజిల్ 91పైసలు పెరిగి లీటరు రూ.91.58కి చేరుకుంది. ముంబయిలో 91పైసలు పెరిగి లీటరు పెట్రోల్ రూ.107.59కి చేరుకోగా, డీజిల్ 94పైసలు పెరిగి రూ.94.08కి చేరింది. చెన్నైలో వరుసగా పెట్రో, డీజిల్ ధరలు లీటరుకు రూ.104.49, రూ.96.11గా వున్నాయి. ఈ నగరంలో పెట్రోల్ లీటరుకు 82పైసలే పెరగగా, డీజిల్ 86పైసలు పెరిగింది. ఇంక ఇతర మెట్రో నగరాల్లో దాదాపుగా 90పైసలే పెరిగింది.
సామాన్యులను దోచుకుంటున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. "నేపథ్యాన్ని సిద్ధం చేసుకుని, పొదుపు గురించి బోధిస్తూ, తమ వైఫల్యాల భారాన్ని మాత్రం ప్రజలపైకి తోసేసున్నారు ఈ ప్రయత్నం పూర్తి స్థాయిలో సాగుతోంది."అని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. సామాన్యుడిని దోచుకోవడం, అదానీని కాపాడడం ఇదే మోడీజీ లోపభూయిష్టమైన నమూనా అని ఆయన విమర్శించారు. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేంద్రప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాల్సి వుందని అన్నారు.

# నేడు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్

**మొదటిపేజీ తరువాయి**

ప్రకటించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఆన్ లైన్ లో మందుల విక్రయాలకు కేంద్రం అనుమతించిం దని, ఏళ్లు గడిచినా నోటిఫికేషన్ ను వెనక్కు తీసుకోలేదని ఎఐఒసిడి అధ్యక్షుడు జగన్నాథ్ షిండే తెలిపారు. థానేలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ కంపెనీలు కేంద్రం ఇచ్చిన సడలింపులను దుర్వినియోగం చేస్తూ, 20 నుంచి 50 శాతం వరకు డిస్కౌంట్లు ఇవ్వడంతో అనైతిక పోటీ నెలకొందని అన్నారు. ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ విక్రయాల కారణంగా నకిలీ మందులు, యాంటి బయాటిక్స్, ప్రిస్క్రిప్షన్ లేని మందులు చెలామణి లోకి వచ్చాయని, ఇది ప్రజారోగ్యానికి, ముఖ్యంగా యువతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయని తెలిపారు.

# అదానీ రక్షణకే నార్వేకు మోదీ..

## రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు

**న్యూఢిల్లీ, మే 19(ప్రజా వినికిడి):** అదానీ వ్యాపార ప్రయోజనాల పరిరక్షణ లక్ష్యంగా ప్రధాని మోదీ నార్వే పర్యటన చేపట్టారని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఈ సంక్షోభ సమయంలో దేశ ప్రజలను వారి మానాన వారిని వదిలేసి, అదానీ కోసం ఈ పర్యటన చేశారన్నారు. నార్వే పాలకులను కలిసి ఆయన 'అదానీకి సాయం చేయండి..అంబానీకి చేయూతను ఇవ్వండి' అని అభ్యర్థించారని ఆరోపించారు. "నార్వేకు చెందిన సావరీన్ వెల్త్ ఫండ్ ఈ ఏడాది ఫిబ్రవరిలో అదానీ గ్రీన్ సంస్థను బ్లాక్‌లిస్టులో పెట్టింది. అక్కడ చిక్కుల్లో పడ్డ అదానీని రక్షించడం కోసం మోదీ రంగంలోకి దిగారు. దీనికోసం 43 ఏళ్ల స్వాతంత్ర భారత చరిత్రలో నార్వేను సందర్శించిన తొలి ప్రధాని హోదాలో మోదీ చారిత్రక పర్యటన జరిపారు. బ్లాక్ లిస్టు నుంచి అదానీ సంస్థను తప్పించాలని ఈ సందర్భంగా నార్వేను అభ్యర్థించారు" అని రాహుల్ 'ఎక్స్' ఖాతాలో విమర్శించారు. 'మరి మీ వ్యక్తిగత అభ్యర్థనను నార్వే ప్రభుత్వం మన్నించిందా మోదీజీ' అని ప్రశ్నించారు. తన ఖాతాకు పత్రికల్లో వచ్చిన వార్తల ఫొటోను జతచేశారు. ఈ వార్తా కథనాలను అనుసరించి, నార్వేకు చెందిన సావరీన్ వెల్త్ ఫండ్ అనేది ప్రభుత్వ బీమా నిధి సంస్థ. మిగులు చమురు, గ్యాస్ రెవెన్యూలను నార్వే భావితరాల కోసం పరిరక్షించడం లక్ష్యంగా ఈ సంస్థ 1990ల నుంచి పనిచేస్తోంది. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యధికంగా 1.2 ట్రిలియన్ డాలర్ల నిధిని ఈ సంస్థ కలిగి ఉంది. ఆర్థిక నేరాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో చమురు వ్యాపారం చేసే అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ (ఏజీఈఎల్)ను ఆ సంస్థ తన పోర్టుఫోలియా నుంచి గత ఫిబ్రవరి 27న తొలగించింది. అంటే ఆ సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టింది. నార్వే సెంట్రల్ బ్యాంక్ అయిన నాగ్రేస్ బ్యాంక్‌తో లావాదేవీల విషయంలో అదానీ గ్రీన్‌పై పలు ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకుంది.

# ఏసీబీ వలకు జలమండలి అవినీతి తిమింగలం..

## మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.100 కోట్లు ఉండొచ్చని అధికారుల అంచనా

**హైదరాబాద్ మే 19(ప్రజా వినికిడి):**
హైదరాబాద్‌లోని మెట్రో వాటర్ సప్లై అండ్ మురుగునీటి పారుదల బోర్డు (హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ)లో భారీ అవినీతి బట్టబయలైంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న పక్కా ఆరోపణలతో వాటర్ బోర్డ్ రెడ్ హిల్స్ విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) ఎస్.ఎల్. కుమార్‌కు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలపై మంగళవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, బంగారం, ఆస్తి పత్రాలు లభించడంతో అధికారులు సైతం విస్తుపోయారు. ఏసీబీ డీఎస్పీ నేతృత్వంలో హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మొత్తం 8 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు జరిగాయి. ఈ రోజు ఉదయం ప్రారంభమైన ఈ తనిఖీల్లో సుమారు రూ.1.10 కోట్లకు పైగా నగదు, కేజీ బంగారు ఆభరణాలు, 2.5 కిలోల వెండి వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పలు కీలకమైన ఆస్తి పత్రాలను కూడా సీజ్ చేశారు. హైదరాబాద్ మల్లాపూర్‌లోని కుమార్ నివాసంలో నగదును లెక్కించి, బంగారు ఆభరణాలను సీల్ చేస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం కుమార్ ఆస్తుల విలువ మార్కెట్‌లో సుమారు రూ.100 కోట్ల వరకు ఉండవచ్చని అనుమానిస్తున్నారు. హైదరాబాద్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీలలో మూడు ఫ్లాట్లు, ఆరు ఓపెన్ ప్లాట్లు, నిజామాబాద్ జిల్లాలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నట్టు గుర్తించారు. దీంతో పాటు కొన్ని కార్లు కూడా ఆయన పేరు మీద ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం ఎస్.ఎల్. కుమార్‌ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, ఈ ఆస్తుల వెనుక ఉన్న ఆదాయ వనరులపై లోతుగా ప్రశ్నిస్తున్నారు. ఆయనకు సంబంధించిన బ్యాంకు లాకర్లను కూడా తెరిచి తనిఖీ చేయనున్నారు. గతేడాది డిసెంబర్‌లోనూ రవాణా శాఖకు చెందిన డిప్యూటీ కమిషనర్ మూడ్ కిషన్ కేసులో ఏసీబీ సుమారు రూ.100 కోట్లకు పైగా అక్రమాస్తులను గుర్తించిన విషయం తెలిసిందే. ఇప్పుడు వాటర్ బోర్డ్ అధికారి కేసులోనూ అదే స్థాయిలో ఆస్తులు బయటపడటం తెలంగాణలో కలకలం రేపుతోంది. ఈ సోదాలపై పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సాయంత్రం అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
బుధవారం 20 మే 2026

## నూతన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన వికాస్ మహా ఐఏఎస్ కు శుభాకాంక్షలు తెలిపినమాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి




**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**మంగళవారం రోజు ఎల్బీనగర్ నూతన జోనల్ కమిషనర్ శ్రీ వికాస్ మహాతో ఐఏఎస్ ని జిహెచ్ఎంసి కార్యాలయంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కు అభినందనలు తెలియజేస్తూ, జోన్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ,బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ సహా పరిసర ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం,మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం,రోడ్లు, వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు.

# సెంట్రింగ్ కార్మికులకు అండగా ఉంటా






## ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
సెంట్రింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ నందు సెంట్రింగ్ కాంట్రాక్టర్ అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బినగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని,కార్మికులకు భద్రతా పరికరాలు అందించాలని, పని సమయంలో ప్రమాదాలకు గురైన వారికి తగిన నష్టపరిహారం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు నిర్మాణ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న సెంట్రింగ్ కార్మికుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మీయొక్క కష్ట సుఖాలల్లో తోడుగా ఉంటా,మీరందరూ క్రమశిక్షణగా ఉండి ఓపికతో పోరాటం చేయండి మీతో పాటు పోరాడుత అని అన్నారు.అనంతరం పలువురి సభ్యులకు సుధీర్ రెడ్డి లేబర్ కార్డులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బారాస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ఉద్యమకారులు మాధవరం నరసింహారావు, మల్లేష్ గౌడ్,అధ్యక్షులు నర్సింహా,ఉపాధక్షులు రాఘువేంద్ర,ప్రధాన కార్యదర్శి గోవింద్,కార్యదర్శి అంజి,కోశాధికారి ఆంజనేయులు పలువురు కార్మిక సంఘాల నాయకులు,ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డబ్బు కోసం.. మట్టి తింటున్నారు

**నక్షబాటలను, పాటు కాలువలను ఆక్రమిస్తే సహించం - భూ బకాసురుల భరతం పడతాం**

**టాటా కంపెనీకి కేటాయించిన 40 ఎకరాలను పేదలకు పంచాలి - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలో ప్రకృతి సిద్ధమైన వనరులకు ఆటంకం కలిగిస్తే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. మంగళవారం నందిగామ మండలం మొదల్లగూడెంలోని సర్వేనెంబర్ 292 భూముల్లో ఆక్రమణకు గురైన నీటి పరివాహ ప్రదేశాలను పరిశీలించారు.
సర్కారు భూములను చౌకగా తీసుకొని న క్షబాటులను,కాలువలను,కుంటలను ధ్వంసం చేస్తే రాబోయే రోజుల్లో భారీ వరద విపత్తుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో టిడిపి



హయాంలో పాటు కాలువలు,చెక్ డ్యాములు నిర్మించిందని, జన్మభూమి ,ప్రజల వద్దకు పాలన వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు లబ్ధి చేకూర్చిందన్నారు. ప్రకృతి సిద్ధంగా వచ్చే నీటి పరివాహక ప్రదేశంలో కళాశాలను నిర్మించి వరద నీటిని పక్కదారి మళ్లించిన వారిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు కళాశాల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లోని మట్టిని తీసి వ్యాపారం చేయడం సిగ్గుచేటు అన్నారు. మొదల్లగూడలో వంతెన వద్ద వరద నీరు రాకుండా వేసిన సిమెంటు పలకలను తొలగించే లా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇఇ చంద్ర ప్రకాష్ కు సూచించారు. సింబయాసిస్ యూనివర్సిటీ ఇచ్చిన 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మామిడిపల్లి శ్రీకాంత్ రెడ్డి,గడ్డం జంగయ్య,చీకుర్తి సుదర్శన్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ ఏస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తుంది..

**ఎవరి బెదిరింపులకు బయపడదు.**

**రాళ్లగూడ రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి..**


**బిఆరెస్ నాయకులు డిమాండ్..**



**శంషాబాద్,(ప్రజావినికిడి):** బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని ఎవరి బెదిరింపులకు భయపడదని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో మంగళవారం బిఅర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 118 నియోజకవర్గ అధ్యక్షుడు కొలను ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. రాళ్లగూడ రోడ్డు నిర్మాణ పనుల జాప్యంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అధికారులను వెంటనే స్పందించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో, కొందరు కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బిఆర్ ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా కొలను ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యలపై ప్రశ్నించడం ప్రజా ప్రతినిధుల బాధ్యత అధికారులను ప్రశ్నిస్తే అధికార పక్ష నాయకులకు ఎందుకు మింగుడు పడడం లేదు? ప్రజల కోసం మాట్లాడే నాయకులను టార్గెట్ చేయడం సరికాదు అని అన్నారు.అలాగే అధికారులపై అధికార పార్టీ ఒత్తిళ్లు తేవడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.119 నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిన్నగండు రాజేందర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్టీలకు అతీతంగా పని చేయాలి కానీ ప్రజల ఇబ్బందులను రాజకీయ లాభనష్టాలకు ఉపయోగించుకోవడం మానుకోవాలి అని హితవు పలికారు.118, 119 డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచమల్ల జయసింహా మాట్లాడుతూ.. బిఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడదని అధికార పక్షం చేసే ప్రతి తప్పిదాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం అన్నారు.వచ్చే ఎన్నికల్లో బిఅరెస్ అభ్యర్థి కార్తిక్ రెడ్డి విజయం సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిఅరెస్ శంషాబాద్ సీనియర్ నాయకులు చిలకమర్రి పరందాములు, రాచమల్ల రమేష్, గుంటి చరణ్, హనుమంతు ముదిరాజ్, పరమేష్ తదితరులతో పాటు యువ నాయకులు రాచమల్ల కార్తిక్, బక్క శ్రీకాంత్, వేణు గౌడ్ , ఇతరులు పాల్గొన్నారు.

# సరైన ప్రణాళికలతో ముందుకు సాగాలి

**ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు - మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యం సర్టిఫికెట్లపై శిక్షణ**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
నేటి డిజిటల్ యుగంలో.. పోటీతో కూడిన వ్యాపార ప్రపంచంలో వ్యాపారంలో నిలదొక్కుకోవడం చాలా కష్టమని అయితే సరైన ప్రణాళికలతో ముందుకు వెళ్తే.. విజయవతంగా వ్యాపారాన్ని కొనసాగించవచ్చని ఉద్యం రిజిస్ట్రేషన్ ల శిక్షణ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ కమిషనర్ సునీతా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యం రిజిస్ట్రేషన్ శిక్షణ కార్యక్రమానికి పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలు) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయనీ
వీటి కోసం అనే పథకాలను రూపొందిస్తున్నాయనీ వివరించారు. వీటిపై సరైన అవగాహన లేకుండా చాలా చిన్న పరిశ్రమలు.. పెట్టుబడి నిధుల కొరత,తక్కువ వడ్డీకి రుణాలు లభించకపోవడం,మార్కెట్లో పోటీ వంటి అనేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయనీ,దీంతో చాలా ఎంఎస్ఎంఈలులు మూతపడుతున్నాయనీ పేర్కొన్నారు.కొత్త వ్యాపారాల కోసం ప్రభుత్వ ప్రోత్సాహక పథకం ద్వారా ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి,
చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ సమస్యలన్నిటికీ ఒక పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం “ఉద్యం పోర్టల్ “ను ప్రారంభించిందనీ వారికి వివరించారు.ఈ ఉద్యం పోర్టల్ ఎంఎస్ఎంఈలుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడమే కాకుండా,ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందడంలో ఉన్న అడ్డంకులను తొలగిస్తుందనీ ఎలాంటి ఫీజులు లేకుండా,పేపర్ వర్క్ అవసరం లేకుండా,పూర్తిగా ఆన్‌లైన్‌లోనే రిజిస్ట్రేషన్ చేసుకొని..అనేక ప్రయోజనాలను పొందవచ్చనీ ఆ తర్వాత నమోదైన కంపెనీలు..పాన్, జీఎస్టీ, ఐటీ వంటి ప్రభుత్వ డేటాబేస్‌ల్లో కనబడతాయనీ వివరించారు.మరి ఈ ఉద్యం పోర్టల్ వల్ల ఎంఎస్ఎంఈలకు ఎలాంటి లాభాలు చేకూరుతాయి? ఇందులో ఎలా రిజిస్టర్ అవ్వాలో వాటి గురించి ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వర్లు క్లుప్తంగా వివరించారు.
మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి మాట్లాడుతూ,
ఇది చిన్న వ్యాపారులు తమ ఉత్పత్తులను ఆన్లైన్ లో అమ్మేందుకు సహాయపడే డిజిటల్ వాణిజ్య వేదిక అని ఆమె పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అమ్మకాలు తక్కువ కమిషన్ చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం వంటి



విషయాలను ఆమె వారికి అర్థమయ్యే రీతిలో వివరించారు.
ముఖ్యంగా సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రభుత్వం అందించే పథకం ప్రయోజనాలు ముప్పై ఐదు శాతం వరకు సబ్సిడీ ఇస్తుందని పేర్కొన్నారు. ఇందులో బ్రాండింగ్ సహాయం మార్కెటింగ్ సపోర్టు పచ్చడ్ల తయారీ బేకరీ మసాలా తయారీ స్నాక్స్ యూనిట్లు ఉంటాయని ఇందులో శిక్షణ కూడా లభిస్తుందని అన్నారు.స్టార్ట్ అప్ ఇండియా కొత్త వ్యాపారాల కోసం ప్రభుత్వ ప్రోత్సాహక పథకం అందుబాటులో ఉందని కమిషనర్ సునీత రెడ్డి వివరించారు.

# స్నేహబంధానికి చిరస్మరణీయ వేడుక

**1990-91 ఎస్ఎస్సీ బ్యాచ్ గెట్ టూ గెదర్ సందడి**



**షాద్‌నగర్, (ప్రజావినికిడి):**షాద్ నగర్ పట్టణంలోని మా కన్వెన్షన్‌లో 1990-91 పదవ తరగతి బ్యాచ్ చిన్ననాటి మిత్రులు ఆత్మీయంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం(గెట్ టూ గెదర్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న స్నేహితులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందోత్సాహాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల రోజుల ముచ్చట్లు,కలిసి చేసిన సరదాలు, అప్పటి అనుభవాలను పరస్పరం పంచుకుంటూ అందరూ భావోద్వేగానికి గురయ్యారు. ఆటపాటలు,హాస్య సంభాషణలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.స్నేహితులు మాట్లాడుతూ,జీవిత ప్రయాణంలో ఎంత బిజీ అయినా చిన్ననాటి స్నేహబంధాలు ఎప్పటికీ శాశ్వతమని పేర్కొన్నారు. ఇలాంటి ఆత్మీయ సమావేశాలు మరింత తరచుగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.“స్నేహమేరా జీవితం“ “స్నేహమేరా శాశ్వతం” అనే భావాన్ని ప్రతిబింబించేలా ఈ గెట్ టూ గెదర్ కార్యక్రమం అందరికీ మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# కళ్ళు పోతున్నాయి

## నరకంగా మారిన రాత్రి ప్రయాణం

### ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

### సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు


**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ఈడి లైట్స్ వల్ల కళు కనిపించకుండపోతున్నాయికొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి.



**ఆర్టీవో అధికారుల పర్యవేక్షణ కరువు.**
నియంత్రణ జాడ ఎక్కడ లేదు.
గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది..అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు.ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక...కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి,కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న ఎల్ఈడి లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గోవులబండ తండాలో హనుమాన్ దేవాలయ నాల్గవ వార్షికోత్సవం

### ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న: ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం జిల్లెడ్ చౌదరిగూడ మండలం చింతకుంట తండా గ్రామపంచాయతీలోని గోవుల బండ తండా గ్రామంలో హనుమాన్ దేవాలయ నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో కళకళలాడాలని,వార్షికోత్సవ వేడుకలు భక్తి భావాన్ని పెంపొందించి,అందరికీ ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవిరామ్ చరణ్ నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,మల్కంపహాడ్ సర్పంచి రవీందర్ నాయక్,గుంజల్ పహాడ్ సర్పంచ్ వెంకటయ్య,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,పెద్ద ఎలకిచర్ల సర్పంచ్ సోనీ శేఖర్, మాజీ సర్పంచుల సంఘమ్ ప్రెసిడెంట్ బాబురావు,మాజీ బీఆర్ఎస్ పార్టీ మండల పఅధ్యక్షులు నర్సింగ్ రావు,పెద్దఎల్కిచర్ల ఉపసర్పంచ్ బాలరాజ్,తుమల పల్లి ఉపసర్పంచ్ చంద్రశేఖర్,చింతకుంట తండా మాజీ సర్పంచ హరినాయక్,జాకారం మాజీ సర్పంచ్ శ్రీశైలం,నాయకులు మోహన్ రెడ్డి,రమేష్ నాయక్,జాకారం వెంకన్న,శేరి శ్రీనివాస్ రెడ్డి,ఎదిర నర్సిములు,దశరథం,వినోద్, ప్రవీణ్,మాన్య నాయక్,వినోద్ నాయక్,చందర్ నాయక్,వెంకట్ నాయక్,పరశురామ్ నాయక్,గోపాల్ నాయక్,కిషన్ నాయక్,పెంట్య నాయక్,గోవింద్ నాయక్,శంకర్ నాయక్,గుండ్య నాయక్,శ్రీకాంత్ నాయక్,చందర్ నాయక్,విఠల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిందే

### కోర్టు కేసులపై అఫిడవిట్లు దాఖలు చేయాలి

### ఆలసత్వం చేస్తే చర్యలు తప్పవు..అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) కె చంద్రారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి ఇబ్రహీంపట్నం కార్యాలయంలో డివిజన్ లో ని రెవెన్యూ అధికారులు అయిన ఆర్డిఓ ఇబ్రహీంపట్నం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ప్రొటెక్షన్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజేషన్ డివిజన్ లోని మండల తాసిల్దారులతో కోర్టు కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో డివిజన్ లో ని ప్రభుత్వ భూములకు సంబంధించిన భూసేకరణకు సంబంధించిన అంశాల పై కోర్టుల వారీగా సుప్రీంకోర్టు,హైకోర్టు,జిల్లా కోర్టు అదేవిదంగా ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించడం జరిగినది. ఇందులో తాసిల్దారులకు ప్రభుత్వ భూములకు సంబంధించిన సంరక్షణ గూర్చి అలాగే వివిధ కోర్టులో నమోదైన కేసుల వివరాలు సేకరించి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి ప్రభుత్వ భూములను సంరక్షించాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగినది.ఈ సమీక్షలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత రెడ్డి ఎస్డిసి శ్రీనివాస రెడ్డి,ఎస్డిసి ల్యాండ్ అక్విజిషన్ జి ఎన్ వి.రాజు డివిజన్ లోని తాసిల్దారులు పాల్గొనడం జరిగినది.




# సామాజిక కార్యకర్త,సేవా రత్న అవార్డు గ్రహీత కొల్లూరు యాదగిరి స్వామి







**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
ప్రముఖ సామాజిక కార్యకర్త, "సేవా రత్న" అవార్డు గ్రహీత కొల్లూరు యాదగిరి స్వామి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. చెన్నై నగరంలోని భారతీయ విద్యా భవన్ లో నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో "యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ" ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది. సమాజానికి ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తిస్తూ విశ్వవిద్యాలయం ఈ అత్యున్నత పురస్కారాన్ని అందజేసింది.

**బాధ్యత మరింత పెరిగింది..డా. యాదగిరి స్వామి**
ఈ సందర్భంగా డాక్టర్ యాదగిరి స్వామి మాట్లాడుతూ,
సేవారంగంలో తాను నమ్ముకున్న అంకితభావమే ఈరోజు తనకు ఈ అంతర్జాతీయ గౌరవాన్ని తీసుకువచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ పురస్కారం అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని, డాక్టరేట్ రావడం వల్ల సమాజం పట్ల తనపై బాధ్యతలు మరింత పెరిగాయని ఆయన పేర్కొన్నారు. గతంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తనకు "సేవా రత్న" అవార్డు లభించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారుతన భార్య, పిల్లల పూర్తి సహకారం వల్లే ఈ సేవా కార్యక్రమాలను నిరంతరాయంగా ముందుకు తీసుకెళ్లగలుగుతున్నానని ఆయన తెలిపారు.

**ఘనంగా సత్కరించిన ప్రముఖులు**
ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అమృతవల్లి, మద్రాస్ హైకోర్టు ప్రతినిధి వెంకటేశన్, ప్రముఖులు గోనే నర్సింహ గౌడ్, రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధులు, యూనివర్సిటీ రిజిస్ట్రార్‌లు మరియు డాక్టర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు. హాజరైన ప్రముఖులందరూ డాక్టర్ యాదగిరి స్వామి ని శాలువాతో సత్కరించి, ఆయన సేవలను కొనియాడుతూ ఘనంగా అభినందనలు తెలియజేశారు.

# లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు గురించి ప్రస్తావించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ముఖ్యమంత్రికి స్వయంగా ధన్యవాదాలు తెలిపిన వీర్లపల్లి శంకర్



**షాద్ నగర్, (ప్రజావినికిడి):**పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులకు ఎమ్మెల్యేలకు స్వయంగా సూచించారు. మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు,వాకిటి శ్రీహరి,ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్,ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి,మేఘారెడ్డి, రాకేష్ రెడ్డి,వంశీకృష్ణ,బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో మాట్లాడినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు.ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక సూచనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు వీర్లపల్లి శంకర్ తెలిపారు.జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం పేర్కొన్నారని ఆయన స్పష్టం చేశారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలోని ఇతర సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రులు ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు.దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.జిల్లాలో సమస్యల పరిష్కారం పనుల్లో పురోగతిపై మంత్రుల ఆధ్వర్యంలో తరచూ తనను కలవాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు.ఈ భేటీ సందర్భంగా ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంతోషం వ్యక్తం చేశారు.యుద్ధ ప్రాతిపదికన పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు తీరుపై స్పందించి భూసేకరణ వాటికి చెల్లించాల్సిన బిల్లులతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేయడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఒక్కొక్కటిగా సమస్యలు తీరిపోతున్నాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు.

# 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక

### ఈ నెల 22న నిర్వహించే జిల్లాస్థాయి సభలను విజయవంతం

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 22న నిర్వహించే జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.




మంగళవారం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మే 22వ తేదీన జిల్లాస్థాయి సభలు సమర్ధవంతంగా నిర్వహించాలనే ప్రభుత్వ సూచనల మేరకు రంగారెడ్డి జిల్లాలో జిల్లాస్థాయి సభను నిర్వహించేందుకు అనువైన వేదికను ఏర్పాటు చేసి ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి సభను ప్రారంభించాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి సభలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, ఎమ్మెల్యేలకు ముందస్తు సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాస్థాయి సభను రాష్ట్ర గీతంతో ప్రారంభించాలని, ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించాలని, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు చదివి వినిపించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ అభివృద్ధి పథకాల పై చర్చించాలని, జిల్లాస్థాయి సభలో ఆర్డీఓలు, తహశీల్దార్, ఎంపిడిఓ,వార్డు సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత,రైతులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఉండేలా చూడాలని సూచించారు. మహిళలు వృద్ధులు కూర్చునేందుకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయాలని, ప్రదర్శన కోసం స్క్రీన్ ప్రొజెక్టర్ ఏర్పాటు చేయాలని,వేసవి కాలం అయినందున త్రాగునీరు,నీడ కోసం ఏర్పాట్లు చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ బ్యానర్ ప్రదర్శించాలని సూచించారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి జిల్లాస్థాయి సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.
ఈ జూమ్ మీటింగ్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)చంద్రా రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కిరణ్మయి డీఆర్ఓ శారద,జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి,సిపిఓ సౌమ్య, డిపిఓ సురేశ్ మోహన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్మన్ ఘాట్ లో భాగ్యలక్ష్మి బేకర్స్ ఘనంగా ప్రారంభం



**కర్మన్ ఘాట్,(ప్రజా వినికిడి):** ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మన్ ఘాట్ లోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎదురుగా బాలాజీ ధాబా పక్కన నిర్వాహకులు మహేష్ భాటి,వివేక్ భాటి లు నూతనంగా ఏర్పాటు చేసిన భాగ్యలక్ష్మి బేకర్స్ (ప్యూర్ వెజ్ )ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై చైతన్య పురి డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ తో కలిసి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, కర్మన్ ఘాట్ లాంటి ప్రాంతంలో ఇలాంటి బేకరి ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన కేకులు బిస్కెట్లు స్నాక్స్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఇలాంటి వ్యాపారాలు ముందుకు రావాలని సూచించారు.ప్రజల అభిరుచులకు అనుగుణంగా తాజా రుచికరమైన బేకరీ ఉత్పత్తులను సరసమైన ధరలకు అందించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మితురామ్ భాటి, సునిల్, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నిరుద్యోగులకు గుడ్‌న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపు

**హైదరాబాద్ సిటీ, మే 19 (ప్రజా వినికిడి):**
తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలకు సంబంధించి గరిష్ఠ వయోపరిమితిని మరో పదేళ్ల పాటు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం సాధారణ ప్రభుత్వ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి గరిష్ఠ వయోపరిమితి 34 ఏళ్లుగా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇది ఇప్పుడు 44 ఏళ్లకు పెరిగింది. ఈ అదనపు వయో సడలింపు నిబంధన ఏడాది పాటు రానున్న అన్ని నోటిఫికేషన్లకు వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగాల భర్తీలో జరిగిన ఆలస్యం, కరోనా మహమ్మారి, నోటిఫికేషన్లు రాకపోవడం వంటి కారణాల వల్ల ఎంతోమంది నిరుద్యోగులు వయోపరిమితి దాటిపోయి నష్టపోయారు. ఈ నేపథ్యంలో వయోపరిమితిని పెంచాలంటూ నిరుద్యోగ యువత, అభ్యర్థుల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన వినతులను సానుకూలంగా పరిశీలించిన ప్రభుత్వం ఈ పదేళ్ల సడలింపు ఇస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.రాష్ట్రంలోని వివిధ నియామక సంస్థలు జారీ చేసే అన్ని రకాల జనరల్ ఉద్యోగాల నోటిఫికేషన్లకు ఈ కొత్త నిబంధన వర్తిస్తుంది. అయితే శారీరక దారుఢ్య ప్రమాణాలు అవసరమైన యూనిఫాం సర్వీసులకు మాత్రం ఈ సడలింపు వర్తించదు. పోలీస్, ఎక్సైజ్, ఫైర్, జైళ్లు, అటవీ శాఖల ఉద్యోగాలకు పాత నిబంధనలే కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# బండి సంజయ్ రాజీనామా చేయాలనడం సరికాదు

## : కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి

**హైదరాబాద్ సిటీ, మే 19 (ప్రజా వినికిడి):**
బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవి నుంచి దించాలని, రాజీనామా చేయించాలని సొంత పార్టీ ఎంపీలే ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి అన్నారు. కానీ అది మంచి పద్ధతి కాదని అన్నారు. ఆయనను పదవిలో నుంచి దించేస్తే తాము వస్తామని కొందరు భావిస్తున్నారని ఆరోపించారు. ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, కుమారుడు బండి భగీరథ్ తప్పు చేస్తే బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలనడం సరికాదని అన్నారు.



బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా చట్టానికి లొంగిపోయేలా చేసి బాధ్యతాయుతంగా వ్యవహరించారని కితాబిచ్చారు. మద్యం పాలసీ కేసులో కవిత జైలుకు వెళ్ళినప్పుడు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు రాజీనామా చేశారా అని ప్రశ్నించారు. ఇలాంటి అంశాల్లో పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు అన్నాక తప్పు చేస్తారని, కానీ దానిని రాజకీయం చేయడం సరికాదని అన్నారు. బండి సంజయ్ తన కుమారుడిని దాచిపెట్టకుండా సరెండర్ చేశారని గుర్తు చేశారు.

# లులు హైపర్ మార్కెట్‌లో ఫుడ్ సేఫ్టీ తనిఖీలు

**హైదరాబాద్ సిటీ, మే 19 (ప్రజా వినికిడి):**
రాజధాని హైదరాబాద్‌లోని లులు హైపర్ మార్కెట్‌లో తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు సోమవారం తనిఖీలు చేశారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా చర్యలు తీసుకున్న అధికారులు.. లులు హైపర్ మార్కెట్‌లోని పలు ఆహార పదార్థాలు అపరిశుభ్రంగా ఉన్నట్టు తనిఖీల్లో గుర్తించారు. నిల్వ ఉంచిన మిగిలిన



ఆహార పదార్థాలు, కుళ్లిపోయిన కూరగాయలను కూడా కనుగొన్నారు. గోధుమ పిండి, పప్పు దినుసుల్లో పురుగులు ఉన్నట్లు గుర్తించారు. అదేవిధంగా గడువు తీరిన, తప్పుగా లేబుల్ చేయబడిన ఆహార ఉత్పత్తులను విక్రయానికి ఉంచినట్లు గుర్తించారు. కొన్ని ప్యాక్ చేసిన వస్తువులపై ఎఫ్ఎవీసఎవీసఏఐ లైసెన్స్ గడువు ముగిసినట్లు వెల్లడైంది. మాంసం కోసే విభాగంలో డ్రైన్లు మూసుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపించినట్లు తనిఖీల్లో బయటపడింది. తనిఖీ సందర్భంగా స్వీట్లు, నూనెలు, పిండి పదార్థాలు, పప్పుదినుసులు సహా సుమారు 150కిలోల నాణ్యతలేని ఆహార పదార్థాలను అధికారులు స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. కల్తీ, కృత్రిమ రంగులు ఉపయోగించినట్లు అనుమానం ఉన్న ఆహార నమూనాలను ప్రయోగశాలకు పంపారు.

# అల్వాల్ భూముల వ్యవహారంలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ల సస్పెన్షన్

**హైదరాబాద్, మే 19(ప్రజా వినికిడి):**
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అల్వాల్ పరిధిలో సర్వే నం. 582, 583లకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లపై సస్పెన్షన్ వేటు పడింది. నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న భూములను రికార్డులు పరిశీలించకుండా క్వారీ కార్మికుల పేరుతో వంద గజాల చొప్పున రిజిస్ట్రేషన్ చేసినట్లు విచారణలో తేలింది. ఇదే విషయంపై ఇటీవల ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌ల శాఖ మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి ప్రభుత్వ



భూములను రిజిస్ట్రేషన్ చేసిన ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లను సస్పెండ్ చేయాలని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతును ఆదేశించారు. అక్రమాలు నిజమని తేలడంతో వల్లభనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పని చేసే సమయంలో అవకతవకలకు పాల్పడిన సబ్ రిజిస్ట్రార్ టి.శృతి, మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆర్. సతీషను సస్పెండ్ చేశారు. మేడ్చల్ జిల్లా రిజిస్ట్రార్ ఇచ్చిన విచారణ నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రెరా చైర్మన్ రాజీనామా

**స్వచ్ఛందంగా వైదొలిగేందుకు గతంలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**హైదరాబాద్, మే 19 (ప్రజా వినికిడి):**
'తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ' (టీజీ రెరా) చైర్మన్ ఎన్ సత్యనారాయణ పదవికి రాజీనామా చేశారు. స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకునేందుకు అవకాశం ఇవ్వాలని ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ప్రభుత్వం నుంచి ఆమోదం లభించడంతో మంగళవారం రాజీనామా చేశారు. ఈ పరిణామం రియల్ ఎస్టేట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2023 జూన్‌లో టీజీ రెరా చైర్మన్‌గా సత్యనారాయణ బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ల పదవీకాలంలో ఆయన పలు సంస్కరణలు తీసుకొచ్చారు. పారదర్శకతకు, వినియోగదారుల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు. బిల్డర్లకు వారి బాధ్యతలను తెలియజేయడం, కొనుగోలుదారులకు భరోసా కల్పించటం తన విధుల్లో భాగమని పలు సందర్భాల్లో చెప్పారు. అనుమతి లేని వెంచర్లు, తప్పుడు ప్రకటనలపై కఠినంగా వ్యవహరించారు. రెరా రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి చేశారు. కొనుగోలుదారులు మోసపోకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించేలా వ్యవస్థను బలోపేతం చేశారు. సత్యనారాయణ పదవి నుంచి తప్పుకోవడంతో, ఆయనతోపాటు రాజీనామా చేసేందుకు రెరాలో మరికొందరు సిద్ధపడుతున్నారు. ఈ పరిణామం రెరాలో చర్చనీయాంశంగా మారింది.

# బోటు మనదే.. వేటా మనదే

**మత్స్యకారులకు సీఎం చంద్రబాబు భరోసా**

**మత్స్యకారుల సేవలో పథకం కింద 1.30 లక్షల కుటుంబాలకు రూ. 262 కోట్లు విడుదల**

**కావలి మే 19(ప్రజా వినికిడి):**
మత్స్యకారుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, కావలి నియోజకవర్గంలోని తుమ్మలపెంటలో నేడు జరిగిన 'మత్స్యకారుల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వేట నిషేధ భృతి కింద రాష్ట్రవ్యాప్తంగా 1,30,796 మత్స్యకార కుటుంబాలకు రూ. 20 వేల చొప్పున, మొత్తం రూ. 262 కోట్ల ఆర్థిక సాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "సముద్రంలో చేపల వేట అంటే ప్రాణాలతో చెలగాటమాడటమే. రోజుల తరబడి సముద్రంలోనే ఉండి జీవనోపాధి పొందుతున్న మత్స్యకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు ఉండే వేట నిషేధ సమయంలో వారి కుటుంబాలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఆర్థిక చేయూత అందిస్తున్నాం. గతంలో రూ.10 వేలుగా ఉన్న సాయాన్ని, మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.20 వేలకు పెంచాం" అని తెలిపారు. వరుసగా రెండో ఏడాది కూడా ఈ పథకం ద్వారా సాయం అందిస్తున్నామని, రెండేళ్లలో మొత్తం రూ.505 కోట్లను మత్స్యకారులకు అందించామని గుర్తుచేశారు.




**మత్స్యకారులకు వరాల జల్లు**

ఈ సభలో ముఖ్యమంత్రి మత్స్యకారుల కోసం పలు కీలక హామీలు ప్రకటించారు. 60 శాతం సబ్సిడీపై 200 కొత్త మెకనైజ్డ్ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన మొత్తాన్ని సులభ వాయిదాల్లో రుణంగా అందిస్తామని హామీ ఇచ్చారు. "తీరం మనది, బోటు మనదే, వేటా మనదే. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన తీరప్రాంతంలోకి పొరుగు రాష్ట్రాల బోట్లు వస్తే సహించేది లేదు. మత్స్యకారుల హక్కులను కాపాడటానికి నిఘా పెంచుతాం" అని చంద్రబాబు చెప్పారు.రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి రూ. 3,256 కోట్లతో 9 ఫిషింగ్ హార్బర్లు, 8 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. రూ. 288 కోట్లతో చేపడుతున్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం ఆర్థికంగా బలపడుతుందని, దీనిపై కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. నెల్లూరు జిల్లాలోని 25 మత్స్యకార గ్రామాలను కలుపుతూ మెటల్ రోడ్లు నిర్మిస్తామని, రూ.6.19 కోట్లతో నార్త్ బకింగ్‌హామ్ కెనాల్ పూడికతీత పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**అదనపు ఆదాయం.. సాంకేతికతపై దృష్టి**

చేపల వేటతో పాటు కొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందాలని మత్స్యకారులకు సీఎం సూచించారు. "సీవీడ్



(సముద్రపు నాచు) సాగు ద్వారా మత్స్యకార మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతాం. దీనికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. మత్స్యకారులు పండించే చేపలకు మంచి ధర వచ్చేలా నేనే మార్కెటింగ్ మేనేజర్‌గా వ్యవహరిస్తా" అని భరోసా ఇచ్చారు. మత్స్యకారుల రక్షణ కోసం సముద్రంలో 4,550 ట్రాన్స్‌పాండర్లను ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్టం చేశామని వివరించారు.

# స్వచ్ఛ రథం తరహాలోనే గ్రీన్ షాప్ విధానం

**- రోడ్ల పురోగతి తెలిసేలా ప్రత్యేక డ్యాష్ బోర్డు**

**- స్వమిత్వ కార్యక్రమంలో రెవెన్యూ, సర్వే శాఖలతో సమన్వయం అవసరం**

**- పంచాయతీరాజ్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్**

**అమరావతి మే 19 (ప్రజా వినికిడి):**
స్థానిక సంస్థలు చేసే అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ప్రజలకు తెలియాలి. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక పబ్లిక్ డాష్ బోర్డును తయారు చేయండి. దీనిలో రాష్ట్రంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం, సంబంధిత అభివృద్ధి పనులు, అలాగే రోడ్ల పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే వెసులుబాటు ప్రతి ఒక్కరికి కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు.
పంచాయతీరాజ్ శాఖ 2025-26 ఆర్థిక సంవత్సరానికి స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా
ఆన్ లైన్ విధానంతో పారదర్శకంగా పన్నులు వసూళ్లు చేసిందని చెప్పారు. పంచాయతీలు ఆదాయ వనరులు మరింత పెంచుకొని ముందుకు సాగాలని, ఇదే రీతిలో సమష్టి కృషిని కొనసాగించి వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ ఆ స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు.



పంచాయతీరాజ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల ఉన్నతాధికారులతో సోమవారం క్యాంపు కార్యాలయంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఇటీవల పంచాయతీరాజ్ శాఖ ప్రగతిపై చర్చించారు.
ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "శాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటులో భాగంగా తీసుకొచ్చిన స్వచ్ఛరథాల విధానం మంచి ఫలితాలను ఇస్తోంది. స్వచ్ఛందంగా ప్రజలు రథాల వద్దకు వచ్చి పొడి వ్యర్థాలను ఇచ్చి, నిత్యావసరాలను తీసుకెళ్లడం బాగుంది. దీన్ని ప్రతి నియోజకవర్గంలోనూ అమలు చేస్తున్నాం. ఈ విధానాన్ని మరింత విస్తరించేలా ఆలోచన చేయండి. దీంతోపాటు గ్రీన్ షాప్ పేరుతో తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొచ్చిన విధానాన్ని మరింత విస్తరించి, రాష్ట్రమంతటా అమలు చేయాలి. స్వచ్ఛరథాల ద్వారా ఏప్రిల్ నెలలో 18.86 లక్షల కేజీల చెత్తను సేకరించాం. ఆ వ్యర్థాల విలువ రూ. 3 కోట్ల వరకు ఉంటుంది. గ్రీన్ షాపులను ఇదే స్ఫూర్తితో ప్రజలకు దగ్గర చేయాలి. పొడి వ్యర్థాలను గ్రీన్ షాపుల్లో ఇస్తే, ప్రజలు నిత్యావసరాలను తీసుకెళ్లొచ్చని విస్తృత ప్రచారం కల్పించండి. తద్వారా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన పెంచండి
c రోడ్లు పూర్తి చేయడానికి నిర్దుష్ట సమయం
పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులు నిర్దుష్ట సమయంలో నాణ్యతతో పూర్తయ్యేలా చూడండి. రోడ్ల నిర్మాణం, పనుల పురోగతి ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి. రోడ్ల నిర్మాణ పనులను అధికారులు బాధ్యతగా తీసుకోవాలి. ప్రతి పని మొదలుపెట్టే ముందు కచ్చితంగా ఎప్పటిలోగా పూర్తి చేస్తామనేది సమయం పెట్టుకోండి. ప్రజల వినతుల ద్వారా వచ్చే ప్రతి రోడ్డు పని చక్కగా జరగాలి. ప్రజలకు శాఖ తరపు నుంచి పూర్తి జవాబుదారీ తనం కనిపించాలి. రోడ్ల విషయంలో నాణ్యతకు పెద్దపీట వేయాలి. నిరంతరం క్షేత్రస్థాయి పరిశీలనలు ఉంటేనే రోడ్ల పరిస్థితి అర్థం అవుతుంది. దీనిపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలి" అని చెప్పారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ కాంతిలాల్ దండే, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణతేజ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఈఎన్సీ శ్రీ బాలునాయక్ పాల్గొన్నారు.

# ఇక.... డైలీనా?

## : మళ్లీ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు!




దేశవ్యాప్తంగా పెట్రోలు, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ఇటీవల మూడు రోజుల కిందట పెట్రోలు, డీజిల్‌పై 3.4 రూపాయల చొప్పున పెంచిన విషయం తెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా కొన్ని వర్గాల ప్రజలు ఆందోళనకు కూడా దిగారు. ఇక, నిత్యావసర వస్తువుల నుంచి అన్ని వినియోగ వస్తువుల ధరలు కూడా పెరిగిపోయాయి. ఈ వ్యవహారంపై ఒకవైపు దేశంలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో తాజాగా మరోసారి ధరలు పెరిగాయి. లీటరు పెట్రోలు, డీజిల్‌పై 90 పైసలు చొప్పున పెంచుతూ.. చమురు కంపెనీలు నిర్ణయించారు. మంగళ వారం ఉదయం 6 గంటల నుంచే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో ధరలు మరింత పెరిగిన ట్టు అయింది. ఏపీలో లీటరు పెట్రోలు 114 రూపాయలకు చేరిపోయింది. ఇక, డీజిల్ 101 రూపాయలకు చేరింది. ఫలితంగా ఈ ప్రభావం నిత్యావసర సరుకుల ధరలపై ఎక్కువగా ఉంటుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం పెరుగుతున్న ఇంధన ధరలను గమనిస్తే.. ఇక నుంచి ప్రతి రోజూ పెంచుతారా? అనే డౌట్ వస్తోంది. అయితే.. ఆ అవకాశం మెండుగానే ఉందని చమురు కంపెనీలు కూడా చెబుతున్నాయి. ప్రస్తుతం తమకు రోజుకు 500 కోట్ల రూపాయల మేరకు నష్టం వస్తోందని అంటున్నాయి. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కూడా.. ఎక్సైజ్ సుంకాన్ని ఎత్తేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ.. కంపెనీలపై భారం పడుతోంది. దీంతో సుమారు.. 125 రూపాయల వరకు పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగినా ఆశ్చర్యం లేదని అంటున్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు.. రోజుకో తీరుగా మారుతున్నాయి. నిన్నటి వరకు యుద్ధ విరామం ప్రకటించామని చెబుతున్న అమెరికా అధ్యక్షుడు.. ఇప్పుడు ఏకంగా అణు యుద్ధం జరిగినా ఆశ్చర్యం లేదన్న సంకేతాలు ఇస్తున్నారు. మరోవైపు ఇరాన్ కూడా.. పౌరులను అప్రమత్తం చేస్తోంది. ఈ పరిణామాలతో అన్ని దేశాలు కూడా.. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకున్న చందంగా.. ప్రస్తుత సమయంలోనే ఇంధనాన్ని విరివిగా(యుద్ధ విరామం) కొనుగోలు చేస్తున్నాయి. దీంతో ధరలు ఆకాశాన్ని చేరుతున్నాయి.

# దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు



**మే 19(ప్రజా వినికిడి):**
ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏపీ దేవాదాయ శాఖ సస్పెండెడ్ అసిస్టెంట్ కమిషనర్ కే. శాంతికి ఏసీబీ ప్రత్యేక కోర్టులో మరోసారి చుక్కెదురైంది. ఆమె జ్యుడీషియల్ రిమాండ్‌ను కోర్టు జూన్ 2 వరకు పొడిగించింది. జైలు నుంచి బయటకు వచ్చేందుకు శాంతి రెండు సార్లు బెయిల్ పిటిషన్లు దాఖలు చేసినప్పటికీ.. కేసు దర్యాప్తు కీలక దశలో ఉందని, ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందన్న ఏసీబీ న్యాయవాదుల వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం ఆమె బెయిల్‌ను తిరస్కరించింది.
గతంలో జరిగిన ఏసీబీ దాడుల్లో, నిబంధనలకు విరుద్ధంగా సంపాదించిన కోట్లాది రూపాయల విలువైన బినామీ ఆస్తులు, భూముల పత్రాలు, నగదును స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా రిమాండ్ పొడిగింపుతో ఆమె జైలులోనే మరికొన్ని రోజులు గడపక తప్పడం లేదు. ప్రస్తుతం ఆమె విజయవాడ జిల్లా జైల్లో ఉన్నారు.

# మౌనిక వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తుంది

## : మంచు మనోజ్ ప్రకటన

**మే 19(ప్రజా వినికిడి):**




టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన భార్య భూమా మౌనిక రెడ్డి రాజకీయ ప్రవేశంపై కీలక ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో ఆమె పోటీ చేస్తుందని వెల్లడించారు. తాము ప్రస్తుతం రాజకీయాల్లో భాగమయ్యామని తెలిపారు. (మే 20న) తన పుట్టినరోజు సందర్భంగా నేడు ఆయన మీడియాతో సమావేశమయ్యారు. ఇటీవలే తాను ప్రారంభించిన 'ఐఖ్య' సంస్థపై వస్తున్న సందేహాలకు ఈ సందర్భంగా ఆయన సమాధానమిచ్చారు. 'ఐక్య' అనేది రాజకీయ సంస్థ కాదని, ప్రజల గొంతుకగా ఉండేందుకు దాన్ని ప్రారంభించానని మనోజ్ తెలిపారు. ఈ సంస్థకు, రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'ఐక్య' కార్యకలాపాల కోసం తన సొంత నిధులనే వెచ్చిస్తానని ఆయన వివరించారు. ఈ క్రమంలోనే, తన తండ్రి మోహన్ బాబుతో ఉన్న గొడవలు సద్దుమణిగాయా అని మీడియా ప్రశ్నించగా... "ఆ ప్రశ్న ఎవరిని అడగాలో మీకు తెలుసు. కానీ మైక్‌తో వెళ్లకండి, వెళ్లినా హెల్మెట్ పెట్టుకోండి" అంటూ మనోజ్ సరదాగా వ్యాఖ్యానించారు.

# గ్లోబల్ వేదికపై భారత ప్రతిభ..

## యాపిల్ అవార్డుల రేసులో మన యాప్‌లు..

**మే 19(ప్రజా వినికిడి):**



ప్రపంచ టెక్ దిగ్గజం యాపిల్ ఏటా నిర్వహించే ప్రతిష్ఠాత్మక 'యాపిల్ డిజైన్ అవార్డ్స్ 2026' ఫైనలిస్టుల జాబితాలో రెండు భారతీయ యాప్‌లు చోటు దక్కించుకున్నాయి. యాప్, గేమ్ డిజైన్‌లో సృజనాత్మకత, నూతన ఆవిష్కరణలు, సామాజిక బాధ్యతను గుర్తించే ఈ అవార్డుల కోసం ప్రపంచవ్యాప్తంగా పోటీ నెలకొంటుంది. ఈ ఏడాది మొత్తం 36 ఫైనలిస్టులను ఆరు కేటగిరీలలో ప్రకటించగా అందులో 'కథా రూమ్', 'గిటార్ విజ్' అనే భారతీయ యాప్‌లు ఉండటం విశేషం.

**భారతీయ సంస్కృతికి పెద్దపీట: కథా రూమ్**
'సోషల్ ఇంపాక్ట్' కేటగిరీలో ఫైనలిస్ట్‌గా నిలిచిన 'కథా రూమ్' యాప్, భారతీయ జానపద కథల స్ఫూర్తితో రూపొందించబడింది. పిల్లలకు నిద్రపోయే ముందు కథలు చెప్పే ఈ యాప్‌లో, సంప్రదాయ గోండ్ కళాశైలిని ప్రతిబింబించే చిత్రాలు, ఆకట్టుకునే సౌండ్ డిజైన్ ఉంటాయి. భారతీయ సంస్కృతికి, కథలకు ప్రాతినిధ్యం వహించేలా ఈ యాప్‌ను తీర్చిదిద్దారని ఆపిల్ ప్రశంసించింది. దేశీయ సంప్రదాయాలను డిజిటల్ రూపంలో ప్రపంచానికి పరిచయం చేయడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తోంది.

**అందరికీ సంగీతం: గిటార్ విజ్** 'ఇన్‌క్లూజివిటీ' (అందరినీ కలుపుకొనిపోయే) విభాగంలో ఎంపికైన 'గిటార్ విజ్' యాప్‌ను, బిజోయ్ తంగరాజ్ అనే భారతీయ డెవలపర్ ఒంటరిగా అభివృద్ధి చేశారు. ఇది గిటారిస్టుల కోసం రూపొందించిన ఒక ప్రత్యేకమైన టూల్‌కిట్. ముఖ్యంగా అంధులు, ఇతర దివ్యాంగులు కూడా సులభంగా గిటార్ వాయించడం నేర్చుకునేందుకు ఈ యాప్ సహకరిస్తుంది. ఇందులో వాయిస్‌ఓవర్ ఇంటిగ్రేషన్, డైనమిక్ టైప్ సపోర్ట్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఉన్నాయి. పిచ్, కార్డ్స్, వేళ్ల స్థానాలపై యాప్ స్పష్టమైన వాయిస్ గైడెన్స్ ఇస్తుంది.
ఏటా యాపిల్ డిలైట్ అండ్ ఫన్, ఇన్‌క్లూజివిటీ, ఇన్నోవేషన్, సోషల్ ఇంపాక్ట్ వంటి వివిధ కేటగిరీలలో అత్యుత్తమ యాప్‌లను ఈ అవార్డులతో సత్కరిస్తుంది. గతంలో కూడా 2025లో లూమీ, డెనిమ్, ఎవాల్వ్, 2024లో మెడిటేట్ వంటి భారతీయ యాప్‌లు ఫైనల్స్‌కు చేరాయి. తాజా పరిణామం గ్లోబల్ టెక్ ప్లాట్‌ఫామ్‌లపై భారతీయ డెవలపర్ల పెరుగుతున్న నైపుణ్యానికి, ఆవిష్కరణలకు అద్దం పడుతోంది.

# మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...

## ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి

**మే 19(ప్రజా వినికిడి):**
ప్రధాని నరేంద్ర మోదీ నార్వే పర్యటనలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. భారత ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛపై ప్రశ్నలు లేవనెత్తిన ఓ నార్వేజియన్ జర్నలిస్టుకు, భారత విదేశాంగ శాఖ అధికారి ఘాటుగా సమాధానమిచ్చారు. 'ఏమైనా సమస్యలుంటే కోర్టుకు వెళ్లండి' అంటూ ఆయన ఇచ్చిన జవాబు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.
ఐరోపా పర్యటనలో భాగంగా ఓస్లోలో ప్రధాని మోదీ, నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్వే ప్రధాని ప్రశ్నలకు సమాధానమిచ్చినా, మోదీ మాత్రం ప్రశ్నలను పట్టించుకోకుండా వెళ్లిపోయారు. దీనిపై నార్వేజియన్ జర్నలిస్ట్ హెల్లె లింగ్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ తన ప్రశ్నను



స్వీకరించలేదని ఆమె ఆరోపించారరు.
అనంతరం భారత విదేశాంగ శాఖ నిర్వహించిన మీడియా సమావేశంలో అదే జర్నలిస్ట్ పాల్గొన్నారు. భారత ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ వంటి అంశాలపై ఆమె ప్రశ్నలు సంధించారు. దీంతో ఆమెకు, విదేశాంగ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.
సిబి జార్జ్ తన సమాధానంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా సమర్థించారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిందని, న్యాయం కోసం ఆర్టికల్ 32, 226 కింద కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. కొంతమంది విదేశీ విమర్శకులు "అజ్ఞాన ఎన్జీవోలు" ఇచ్చే నివేదికలపై ఆధారపడి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏవైనా సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని ఆమెకు సూచించారు.
జర్నలిస్ట్ పదేపదే అడ్డుతగలడంతో సిబి జార్జ్ కాస్త అసహనానికి గురయ్యారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, భారత దౌత్యాధికారి ఇచ్చిన బలమైన సమాధానంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఆలయాల బంగారంపై ప్రభుత్వ గురి?..

## కేంద్రం వివరణ!

**మే 19(ప్రజా వినికిడి):**



దేశంలోని వివిధ దేవాలయాలు, మతపరమైన సంస్థల వద్ద ఉన్న బంగారాన్ని నగదుగా మార్చుకునే (మానిటైజేషన్) యోచనలో ప్రభుత్వం ఉందంటూ సాగుతున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. ఇవన్నీ అబద్ధపు ప్రచారాలని, అలాంటి ప్రతిపాదనేమీ తమ వద్ద లేదని స్పష్టం చేసింది. ఆలయాల బంగారు నిల్వలను తీసుకుని వాటికి బదులుగా గోల్డ్ బాండ్లు జారీ చేయడానికి కేంద్రం సిద్ధమవుతోందని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా సహా కొన్ని మీడియా సంస్థల్లో వార్తలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం స్పందిస్తూ.. "దేవాలయాల ట్రస్టులు, మతపరమైన సంస్థల బంగారాన్ని మానిటైజ్ చేసే పథకాన్ని తీసుకురాబోతున్నామనే వార్తల్లో ఎలాంటి నిజం లేదు. అవన్నీ పూర్తిగా అవాస్తవం. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి" అని కొట్టిపారేసింది. అలాగే ఆలయ గోపురాలు, తలుపులు, ఇతర నిర్మాణాలపై ఉండే బంగారు పూతలను భారత 'వ్యూహాత్మక బంగారు నిల్వలు'గా పరిగణించబోతున్నారనే ప్రచారాన్నీ ప్రభుత్వం ఖండించింది. అధికారిక వెబ్‌సైట్లు, ప్రకటనల ద్వారా వచ్చే సమాచారాన్ని మాత్రమే నమ్మాలని.. ఎలాంటి ఆధారాల్లేని ఇలాంటి వదంతులతో ప్రజల్లో గందరగోళం సృష్టించొద్దని పౌరులను కోరింది.

# రష్యా చమురుపై అమెరికా తాత్కాలిక ఊరట...

## భారత్‌కు ప్రయోజనమేనా?

**మే 19(ప్రజా వినికిడి):**
పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేస్తున్న వేళ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. భారత్ సహా అధికంగా చమురు దిగుమతులపై ఆధారపడిన దేశాలకు తాత్కాలిక ఊరట కల్పిస్తూ ఓ తాజా లైసెన్స్‌ను జారీ చేసింది. ఆంక్షల కారణంగా సముద్రంలో చిక్కుకుపోయిన రష్యా ముడి చమురు కార్గోలను స్వీకరించేందుకు 30 రోజుల పాటు అనుమతి ఇచ్చింది. హర్మూజ్ జలసంధి వద్ద నెలకొన్న ఆందోళనలతో ముడి చమురు ధరలు అధిక స్థాయిలో ఉన్న ప్రస్తుత తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా అనుమతి దేనికి?**
యూఎస్ ట్రెజరీ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ఈ తాత్కాలిక లైసెన్స్, ఇప్పటికే నౌకల్లో లోడ్ చేసి సముద్ర మార్గంలో ఉన్న రష్యా ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులను అందుకునేందుకు మాత్రమే వర్తిస్తుంది. దీని ద్వారా కొత్తగా రష్యా నుంచి చమురు దిగుమతులు చేసుకోవడానికి గానీ, కొత్త వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి గానీ అవకాశం లేదు. ఇంధన కొరతతో ఇబ్బంది పడుతున్న దేశాలకు మద్దతుగా, సరఫరాలో అంతరాయాలను నివారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ తన 'ఎక్స్' ఖాతాలో తెలిపారు. భౌతిక



క్రూడ్ మార్కెట్‌ను స్థిరీకరించడం, ఇంధన అవసరాలు అధికంగా ఉన్న దేశాలకు చమురు చేరేలా చూడటం కూడా ఈ లైసెన్స్ ఉద్దేశమని ఆయన వివరించారు.

**భారత్‌కు ఎలా ప్రయోజనం?**
అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం భారత్‌కు ఎంతో కీలకమైంది. తన మొత్తం చమురు అవసరాల్లో 85 శాతానికి పైగా దిగుమతులపై ఆధారపడే భారత్, ప్రపంచ ఇంధన సరఫరా గొలుసులో ఏ చిన్న మార్పు జరిగినా తీవ్రంగా ప్రభావితమవుతుంది. గత ఏడాది కాలంగా భారత్ రష్యా నుంచి రాయితీ ధరలకు భారీగా చమురు కొనుగోలు చేస్తోంది. ఈ ఏడాది మార్చి నాటికి రష్యా నుంచి భారత్ దిగుమతులు రోజుకు 2.25 మిలియన్ బ్యారెళ్ల రికార్డు స్థాయికి చేరాయి. తాజా లైసెన్స్ వల్ల, సముద్రంలో చిక్కుకున్న రష్యా చమురు కార్గోలను అమెరికా ద్వితీయ స్థాయి ఆంక్షల భయం లేకుండా భారత రిఫైనరీలు స్వీకరించవచ్చు. ఇది రిఫైనరీలకు స్వల్పకాలికంగా ఊరటనిచ్చే అంశం.

**భారత్ స్పష్టమైన వైఖరి**
అమెరికా తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ రష్యా నుంచి చమురు కొనుగోళ్ల విషయంలో తమ వైఖరి స్పష్టంగా ఉందని భారత్ తేల్చిచెప్పింది. అమెరికా మినహాయింపులతో సంబంధం లేకుండా వాణిజ్య ప్రయోజనాల ఆధారంగానే తమ నిర్ణయాలు ఉంటాయని పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ అన్నారు. "అమెరికా మినహాయింపులకు ముందు, మినహాయింపుల సమయంలో, ఇప్పుడు కూడా మేము రష్యా నుంచి కొనుగోలు చేస్తూనే ఉన్నాం. వాణిజ్యపరంగా మాకు ఏది లాభదాయకమో దానికే ప్రాధాన్యం ఇస్తాం" అని ఆమె మీడియా సమావేశంలో స్పష్టం చేశారు. దేశంలో ముడి చమురు కొరత ఏమీ లేదని, మినహాయింపులున్నా లేకపోయినా సరఫరాలపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆమె భరోసా ఇచ్చారు. కాగా, 2026లో అమెరికా ఇలాంటి తాత్కాలిక లైసెన్స్‌ను జారీ చేయడం ఇది మూడోసారి. గతంలో మార్చి నెలలో జనరల్ లైసెన్సులు 133, 134 కింద తొలుత భారత్‌కు, ఆ తర్వాత ఇతర దేశాలకు కూడా వెసులుబాటు కల్పించింది. 10కి పైగా అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగానే వాషింగ్టన్ మరోసారి ఈ తాత్కాలిక పొడిగింపునకు అంగీకరించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# ఏపీలో పాస్టర్ అభినయ్ దర్శన్ పై కత్తులతో దాడి..

## దాడి వెనుక కుట్ర ఉందన్న అభినయ్

**మే 19(ప్రజా వినికిడి):**



ఏపీలో ఇటీవల 'భరోసా' పేరుతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించిన పాస్టర్ అభినయ్ దర్శన్ పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన పాడేరు నియోజకవర్గం చింతపల్లి మండలం నీరుతోటపాలెం సమీపంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. పాస్టర్ అభినయ్ దర్శన్ తన అనుచరులతో కలిసి కారులో వెళు తుండగా ముసుగులు ధరించిన కొందరు దుండగులు ఒక్కసారిగా దాడికి తెగబడ్డారు. మొదట కారుపై కోడిగుడ్లు విసిరి అడ్డుకున్న దుండగులు, ఆ తర్వాత 'రాజకీయ పార్టీ పేరుతో మత ప్రచారం చేస్తావా?' అంటూ ఆయుధాలు, కత్తులతో పాస్టర్‌తో పాటు మరో ముగ్గురిపై విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన పాస్టర్ రోడ్డు పక్కన పడిపోగా, గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి ఆయనను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో అభినయ్ దర్శన్ మీడియా ముందు పలు సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల ఘటన తరహాలోనే తనను కూడా పూర్తిగా అంతమొందించడానికే ఈ పక్కా స్కెచ్ వేశారని ఆరోపించారు. ఈ దాడి వెనుక పెద్ద కుట్ర దాగి ఉందన్నారు. స్థానిక పోలీసుల విచారణపై తనకు అస్సలు నమ్మకం లేదని స్పష్టం చేశారు. పోలీసులు ఈ కేసులో 'డబుల్ గేమ్' ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై జరిగిన దాడిని తప్పుదోవ పట్టిస్తూ.. తనపై తానే దాడి చేయించుకున్నట్లు చూపేందుకు తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. సమాజంలో పాస్టర్లు అందరూ దొంగలే అనే తరహాలో ఒక తప్పుడు చిత్రీకరణ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సంజూ వర్సెస్ క్లాసెన్.. గ్రౌండ్‌లోనే మాటల యుద్ధం.



సాధారణంగా క్రికెట్ మైదానంలో సంజూ శామ్సన్ అయినా, హెన్రిచ్ క్లాసెన్ అయినా చాలా కూల్‌గా కనిపిస్తారు. కానీ ఐపీఎల్ 2026, 63వ మ్యాచ్‌లో ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ల మధ్య ఊహించని రీతిలో రచ్చ జరిగింది. చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన ఈ పోరులో ఒక వికెట్ విషయంలో మొదలైన గొడవ.. చివరకు అసహ్యకరమైన ప్రవర్తన వరకు వెళ్లింది. క్లాసెన్ అవుట్ అయిన తర్వాత శామ్సన్ వైపు చూస్తూ ఉమ్మి వేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది.

అసలేం జరిగింది?చెన్నై విధించిన 181 పరుగుల లక్ష్యంతో హైదరాబాద్ బ్యాటింగ్ చేస్తోంది. 15వ ఓవర్‌లో నూర్ అహ్మద్ వేసిన మూడో బంతిని క్లాసెన్ భారీ షాట్ ఆడబోయి మిస్ అయ్యాడు. బంతిని అందుకున్న వికెట్ కీపర్ సంజూ శామ్సన్ మెరుపు వేగంతో క్లాసెన్‌ను స్టంప్ అవుట్ చేశాడు. క్లాసెన్ కాలు కొంచెం గాలిలో ఉండటంతో థర్డ్ అంపైర్ కూడా అవుట్ ఇచ్చాడు. అయితే తాను అవుట్ కాదని క్లాసెన్ భావించాడు. ఆ సమయంలో శామ్సన్ తన వైపు సీరియస్‌గా చూడటంతో క్లాసెన్‌కు కోపం వచ్చింది. ఇద్దరి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. అంపైర్లు, తోటి ఆటగాళ్లు సర్దిచెప్పినా క్లాసెన్ ఆగ్రహంతో ఊగిపోయాడు.శృతిమించిన క్లాసెన్ ప్రవర్తనపెవిలియన్ వైపు వెళ్తున్న క్లాసెన్ ఒక్కసారిగా వెనక్కి తిరిగి సంజూ శామ్సన్ వైపు చూస్తూ ఉమ్మి వేశాడు. ఈ దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. క్లాసెన్ లాంటి ప్రొఫెషనల్ ప్లేయర్ ఇలా ప్రవర్తించడం చూసి నెటిజన్లు షాక్ అవుతున్నారు. సంజూ శామ్సన్ ఏమైనా దూషించాడా? లేక క్లాసెన్ కేవలం అవుట్ అయిన కోపంలో అలా చేశాడా? అన్నది చర్చనీయాంశంగా మారింది. ఇద్దరి మధ్య జరిగిన ఈ గొడవ వల్ల గ్రౌండ్‌లో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ ప్రవర్తనపై బీసీసీఐ (దీజజ×) ఎలాంటి చర్యలు తీసుకుంటుందో అని అందరూ ఎదురుచూస్తున్నారు.మ్యాన్ ఆఫ్ ది మొమెంట్.. కానీ వివాదంలో!నిజానికి ఈ మ్యాచ్‌లో క్లాసెన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. స్పిన్నర్లకు అనుకూలిస్తున్న చెన్నై పిచ్‌పై 26 బంతుల్లో 47 పరుగులు చేసి మ్యాచ్‌ను హైదరాబాద్ వైపు తిప్పాడు. ఇషాన్ కిషన్‌తో కలిసి 75 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. 180కి పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన క్లాసెన్.. ప్రస్తుతం ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 555 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. కానీ ఈ

## : వైభవ్ సూర్యవంశీకు ఆ బలహీనత.. క్లారిటీ ఇచ్చేసిన కోచ్..!

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 21 బంతుల్లోనే 46 పరుగులు చేసి క్రీజులో ప్రమాదకరంగా మారిన తరుణంలో, ఢిల్లీ క్యాపిటల్స్ అన్‌క్యాప్డ్ ఆల్‌రౌండర్ మాధవ్ తివారీ వేసిన ఒక అద్భుతమైన స్లో డెలివరీకి సూర్యవంశీ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఈ వికెట్ పడిన తీరుపై క్రికెట్ విశ్లేషకులు, అభిమానులు సామాజిక మాధ్యమాల్లో రకరకాలుగా స్పందిస్తున్నారు. పేస్ తగ్గించి బంతులు వేస్తే ఈ 15 ఏళ్ల యువ బ్యాటర్ తడబడుతున్నాడనే ప్రచారం మొదలైంది.కోచ్ విక్రమ్ రాథోడ్ ఘాటు సమాధానం..మ్యాచ్ ముగిసిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడిన రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోడ్ ఈ విమర్శలను పూర్తిగా కొట్టిపారేశారు. "ఈ ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కారు. ప్రతి ఆటగాడికి ఏదో ఒక చోట చిన్న బలహీనత ఉంటుంది. అంత మాత్రానికే స్లో బంతులు ఆడటం వైభవ్ బలహీనత అని నేను అనుకోను. ప్రత్యర్థి బౌలర్లు ఆ వ్యూహాన్ని ప్రయత్నించాలనుకుంటే నిరభ్యంతరంగా ప్రయత్నించుకోవచ్చు" అంటూ ఘాటుగా సమాధానమిచ్చారు. ఢిల్లీ వికెట్ స్వభావాన్ని బట్టి చూస్తే, బంతి కాస్త గ్రిప్ అవుతున్నప్పుడు ఏ అగ్రశ్రేణి బ్యాటర్ అయినా సరే వేగం తగ్గించి వేసే బంతులకు ఇబ్బంది పడటం సహజమని ఆయన సమర్థించారు.

వైభవ్ ప్రత్యేకమైన ఆటగాడు.. ఎవరినీ కాపీ కొట్టనవసరం లేదు..!సూర్యవంశీ ప్రతిభపై కోచ్ రాథోడ్‌కు పూర్తి నమ్మకం ఉంది. "అతను చాలా ప్రత్యేకమైన ఆటగాడు. అతని



సామర్థ్యం ఎలాంటిదో ఇప్పటికే అందరికీ అర్థమైంది. జట్టుకు కావాల్సిన మంచి ఆరంభాన్ని అతను ఇస్తున్నాడు. త్వరలోనే అతను ఈ మెరుపు ఇన్నింగ్స్‌ను ఒక భారీ శతకంగా లేదా భారీ స్కోరుగా మారుస్తాడని ఆశిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఇదే సమయంలో, ధ్రువ్ జురెల్ లాగా వైభవ్ కూడా క్రీజులో ఎక్కువ సమయం గడపడంపై దృష్టి పెట్టాలా? అని అడిగిన ప్రశ్నకు ఆ యన ఆసక్తికరమైన సమా ధానం ఇచ్చారు. "ఒక్కో ఆటగాడికి ఒక్కో శైలి ఉంటుంది. ధ్రువ్ లాగా వైభవ్ ఆడాల్సిన పనిలేదు, వైభవ్ లాగా ధ్రువ్ ఆడనక్కర్లేదు. తమ సొంత బలాలను నమ్ముకుని ఆడితే విజయం సాధిస్తారు" అని స్పష్టం చేశారు.

## ఐపీఎల్ కంటే డబుల్ మజాకు ప్లాన్ చేసిన బీసీసీఐ..



ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ జోష్ నడుస్తోంది. మే ఆఖరి నాటికి ఈ ధనాధన్ లీగ్ ముగియనుంది. అయితే, క్రికెట్ అభిమానులకు విరామం లేకుండా చేసేందుకు బోర్డు పక్కా ప్లాన్ వేసింది. ఐపీఎల్ ముగిసిన వెంటనే జూన్ మొదటి వారంలోనే టీమిండియా అంతర్జాతీయ క్రికెట్ బరిలోకి దిగనుంది. ఇందులో భాగంగా అఫ్గానిస్తాన్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో రెండు జట్ల మధ్య ఒక ఏకైక టెస్టు మ్యాచ్‌తో పాటు మూడు వన్డేల సిరీస్ జరగనుంది.జూన్ 6 నుంచి 10 వరకు మొహాలీ సమీపంలోని ముల్లాన్‌పూర్ వేదికగా ఏకైక టెస్టు మ్యాచ్ జరగనుంది. ఆ తర్వాత జూన్ 14 నుంచి 20 వరకు ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా మూడు వన్డే మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఐపీఎల్‌లో అలసిపోయిన కొందరు సీనియర్ ఆటగాళ్లకు ఈ సిరీస్‌లో విశ్రాంతినిచ్చే అవకాశముంది.ఆగస్టులో లంకతో అసలు సమరం.. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పోరు..!అఫ్గానిస్తాన్ సిరీస్ తర్వాత భారత జట్టు జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు వెళ్లనుంది. ఆ సుదీర్ఘ పర్యటనలు ముగిసిన వెంటనే, ఆగస్టు నెలలో శ్రీలంకతో టెస్టు సిరీస్ షెడ్యూల్ ఖరారైంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) పట్టికలో టాప్ స్థానమే లక్ష్యంగా భారత్ ఈ సిరీస్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది.బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ బోర్డు అంతర్గత వర్గాల సమాచారం ప్రకారం, ఆగస్టు 15 నుంచి 29 మధ్య ఈ రెండు టెస్టుల సిరీస్ జరగవచ్చని తెలుస్తోంది. ఈ రెండు మ్యాచ్‌లు లంక గడ్డపైనే జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్, వేదికల వివరాలను మరికొద్ది రోజుల్లోనే అధికారికంగా ప్రకటించనున్నారు .యువ ఆటగాళ్లకు బంపర్ ఆఫర్.. సెలక్టర్ల కసరత్తు..!సుదీర్ఘమైన ఐపీఎల్ సీజన్ తర్వాత జరగబోయే సిరీస్ కావడంతో, టీమిండియా సెలక్షన్ కమిటీ సరికొత్త వ్యూహాలతో ముందుకెళ్తోంది. జూన్ 19న జరిగే సెలక్షన్ కమిటీ సమావేశంలో అఫ్గాన్ సిరీస్‌కు సంబంధి ంచిన వన్డే, టెస్ట్ జట్లను ప్రకటించనున్నారు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ వంటి సీనియర్ బౌలర్లకు విశ్రాంతినిచ్చి, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన యువ పేసర్ ప్రిన్స్ యాదవ్ వంటి నయా సంచలనాలకు ఈ సిరీస్ ద్వారా భారత జట్టులో చోటు కల్పించాలని సెలక్టర్లు భావిస్తున్నారు.సరికొత్త కుర్రాళ్లతో అఫ్గాన్‌ను ఢీకొట్టడం, ఆపై ఇంగ్లాండ్ పర్యటన ముగించుకుని ఆగస్టులో లంకతో డబ్ల్యూటీసీ పోరుకు సిద్ధమవ్వడం చూస్తుంటే టీమిండియాకు రాబోయే రోజులు కత్తిమీద సామే అని చెప్పాలి. ఏదేమైనా ఐపీఎల్ వినోదం ముగిసినా, అంతకు మించిన అసలైన అంతర్జాతీయ క్రికెట్ మజాను ఆస్వాదించడానికి భారత క్రికెట్

## బంగారం కొనాలనుకుంటున్నారా..?



బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. .ఆ తర్వాత క్రమంగా దిగివస్తున్నాయి.. ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు, ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా యుద్ధంతో బంగారం, వెండి ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. అయితే.. ఇటీవల ధరలు తగ్గుతూ వస్తున్నాయి. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. దేశీయంగా బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి..24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,930గా ఉంది.

22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,38,350 గా ఉంది.వెండి కిలో ధర రూ.2,65,000 లు గా ఉంది.

అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా..



హైదరాబాద్‌లో గోల్డ్ 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,38,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల గోల్డ్ 10గ్రాముల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉందిఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,51,230, 22 క్యారెట్ల ధర రూ.1,38,500 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,000 ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల ధర రూ.1,38,350 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,65,000 లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,52,730, 22 క్యారెట్ల ధర రూ.1,40,000 ఉంది. వెండి కిలో ధర రూ.2,70,000 ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,50,930, 22 క్యారెట్ల ధర రూ.1,38,350 ఉంది. వెండి కిలో ధర రూ.2,65,000 లుగా ఉంది.

కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## త్వరలోనే చౌకగా ముడిచమురు? ఆ రెండు దేశాల మధ్య చర్చలు!

అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం, ఇరాన్‌పై విధించిన చమురు ఆంక్షలను తాత్కాలికంగా సడలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం వెలువడింది. ఈ ప్రతిపాదన అమలులోకి వస్తే, ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు సరఫరా పెరిగి ధరలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇరాన్‌కు చెందిన తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ నివేదిక ప్రకారం, అమెరికా--ఇరాన్ మధ్య జరుగుతున్న చర్చలకు సంబంధించిన కొత్త ముసాయిదాలో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఇంతకుముందు ప్రతిపాదనలతో పోలిస్తే, ఈసారి చర్చల సమయంలో కొంతవరకు ఆంక్షలను ఎత్తివేయడానికి అమెరికా సిద్ధంగా ఉందని పేర్కొంది.అయితే ఇరాన్ మాత్రం మరింత ముందుకు వెళ్లి, ఏదైనా దీర్ఘకాలిక ఒప్పందం కుదిరే ముందు అన్ని ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. భవిష్యత్తులో కూడా అమెరికా ఒప్పందాన్ని కొనసాగిస్తుందనే హామీ కావాలని టెహ్రాన్ పట్టుబడుతోంది. ప్రస్తుతం అమెరికా మాత్రం తాత్కాలిక మినహాయింపుల వ్యవస్థను మాత్రమే ప్రతిపాదిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇదే సమయంలో రాయిటర్స్ కథనం ప్రకారం మధ్యప్రాచ్య ఉద్రిక్తతలను




తగ్గించే దిశగా ఇరాన్ ఒక సవరించిన ప్రతిపాదనను పాకిస్థాన్ ద్వారా అమెరికాకు పంపింది. ఇటీవల ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలు పూర్తిస్థాయి ఒప్పందానికి దారితీయక పోయినా, ఇరుపక్షాలు సంప్రదింపులు కొనసాగిస్తున్నాయి.ఇదిలా ఉండగా ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ద్వారా ఇరాన్‌కు గట్టిగా హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌కు సమయం చాలా తక్కువగా ఉంది. త్వరగా స్పందించాలి. లేదంటే వారికి ఏమీ మిగలదు అని ఆయన వ్యాఖ్యానించారు. గల్ఫ్ ప్రాంతంలో అమెరికా మిత్రదేశాలపై డ్రోన్ దాడుల నేపథ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇరాన్ చమురు మళ్లీ అంతర్జాతీయ మార్కెట్‌లోకి వస్తే, ప్రపంచ సరఫరా గణనీయంగా పెరుగుతుంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా చమురు రవాణా సాఫీగా జరిగే అవకాశాలు మెరుగుపడతాయి. దీని ప్రభావంతో అంతర్జాతీయ ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం గల్ఫ్ ముడి చమురు ధర బ్యారెల్‌కు

## వాహనదారులకు బిగ్ షాక్.. మరోసారి పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు

మరోసారి వాహనదారులకు షాకిచ్చాయి చమురు కంపెనీలు. పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరిగాయి. గత ఐదు రోజుల్లో ధరలు పెరగడం ఇది రెండోసారి. పెట్రోల్ ధర 86 పైసలు, డీజిల్ ధర 83 పైసలు పెరిగాయి. ఇటీవల లీటర్ పెట్రోల్, డీజిల్‌పై 3 రూపాయల చొప్పున పెంచిన కేంద్రం.. తాజాగా మంగళవారం మరోసారి పెంచుతూ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అయితే కేవలం నాలుగు రోజుల్లోనే మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వాహనదారులను ఆందోళన కలిగిస్తోంది.పశ్చిమ ఆసియా సంఘర్షణ కారణంగా కీలకమైన సముద్ర వాణిజ్య మార్గమైన హోర్ముజ్ జలసంధి దిగ్బంధనానికి గురై, ప్రపంచం ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో మరింత ఇబ్బందిగా మారిపోయింది.ఈ ఏడాది ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్





యుద్ధం నేపథ్యంలో బ్రెంట్ చమురు ధరలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక కాల్పుల విరమణ కోసం అమెరికా, ఇరాన్‌లు మధ్యవర్తిత్వం వహించడానికి ప్రయత్నిస్తున్నందున, బ్రెంట్ చమురు ధర బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా కొనసాగుతోంది.బియ్యంకు పురుగు పడుతుందా? పురుగులు పోవడానికి వంటింటి ఈజీ టిప్స్!యుద్ధ పరిధి విస్తరించడంతో ప్రధాన ఇంధన సరఫరాదారులుగా ఉన్న పశ్చిమ ఆసియా దేశాలు కూడా దాని పరిధిలోకి వచ్చాయి. అయితే, ఇంధన కొరత లేదని, తమ వద్ద తగినంత ఇంధన లవాదిస్తూనే ఉంది.మే 12న కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్త అంతరాయాలు, పెరుగుతున్న ముడి చమురు ధరలు ఉన్నప్పటికీ, భారతదేశం స్థిరమైన ఇంధన ధరలను మరియు నిరంతర ఇంధన సరఫరాలను నిర్ధారించిందని, అదే సమయంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి దేశీయ ఎల్‌పిజి ఉత్పత్తిని గణనీయంగా పెంచిందని అన్నారు.



# సినిమా అనేది ఉద్యోగం కాదు.. ఒక లైఫ్ స్టైల్ : రానా

టాలీవుడ్ నటుడు దగ్గుబాటి రానా ఒకవైపు వైవిధ్యమైన పాత్రల్లో నటిస్తూ, మరోవైపు నిర్మాతగా కూడా క్రేజీ ప్రాజెక్ట్‌లను పట్టాలెక్కిస్తూ చిత్ర పరిశ్రమలో తన ప్రత్యేక ముద్రను చాటుకుంటున్నారు. ఇటీవల 'కాంత' అనే డిఫరెంట్ కంటెంట్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన రానా, నటుడిగా మంచి మార్కులు కొట్టేసినా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి కమర్షియల్ సక్సెస్ అందుకోలేకపోయారు. మరోవైపు, చలనచిత్ర పరిశ్రమ పనితీరు, షూటింగ్స్ సమయంలో పడే కష్టం గురించి రానా చేసిన ఆసక్తికరమైన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. "సినిమా అనేది కేవలం ఉదయం వెళ్లి సాయంత్రం వచ్చే ఉద్యోగం లాంటిది కాదు, అది ఒక లైఫ్‌స్టైల్. ఆ జీవనశైలిలో మీరు కొనసాగాలా వద్దా అనేది పూర్తిగా మీ ఇష్టంపై మాత్రమే ఆధారపడి ఉంటుంది. ఇక్కడ ప్రతి సినిమా కూడా మేకర్స్ నుంచి, నటీనటుల నుంచి ఇంకేదో ఒక కొత్త విషయాన్ని ఆశిస్తూనే ఉంటుంది. కేవలం ఎనిమిది గంటలు డ్యూటీ చేస్తే ఒక అత్యుత్తమమైన సన్నివేశం వచ్చేస్తుందని అనుకోవడానికి ఇదేమీ వస్తువులను తయారుచేసే ఫ్యాక్టరీ కాదు" అని రానా స్పష్టం చేశారు.
సినిమా మేకింగ్ వెనుక ఉండే అంకితభావాన్ని వివరిస్తూ.. "కొన్నిసార్లు మనం సెట్స్‌పై వరుసగా 15 గంటల పాటు ఎంతో కష్టపడి షూటింగ్ చేసినా కూడా, ఆశించిన స్థాయిలో ఒక్క మంచి సీన్ కూడా రాకపోవచ్చు. సినిమా అనేది పూర్తిగా మనం చేసే ప్రాజెక్ట్‌ను బట్టి, అందులోని సిచ్యుయేషన్లను బట్టి మారుతూ ఉంటుంది" అని రానా చెప్పుకొచ్చారు. కేవలం గంటల లెక్కన కాకుండా, క్రియేటివిటీ కోసం ఎంతటి శ్రమనైనా ఓర్చడమే సినిమా రంగం ప్రత్యేకత అని ఆయన విశ్లేషించారు.

# ఇళయరాజాకు 'కరుప్పు' టీమ్ క్షమాపణ



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, అగ్ర నటి త్రిష జంటగా నటించిన తాజా చిత్రం 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు'). టాలెంటెడ్ డైరెక్టర్ ఆర్ జే బాలాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో భారీ కలెక్షన్లతో, హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. హీరో సూర్య కెరీర్‌లో ఇదొక పవర్‌ఫుల్ కమ్ బ్యాక్ హిట్‌గా నిలిచింది. అయితే, ఒకవైపు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధిస్తున్నప్పటికీ.. మరోవైపు ఈ చిత్రంలోని కొన్ని డైలాగులు ఇప్పుడు పెద్ద వివాదానికి దారితీశాయి. ఈ చిత్రంలో భారతీయ సంగీత ప్రపంచంలోనే లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్‌గా పేరొందిన ఇళయరాజాను ఉద్దేశిస్తూ కొన్ని డైలాగ్స్ ఉన్నాయి. ఆ డైలాగులు ఆయన స్థాయిని, గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు, ఆయన అభిమానులు చిత్ర బృందంపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. వివాదం ముదురుతుండటంతో 'కరుప్పు' మూవీ టీమ్ స్పందించింది. ఇళయరాజాకు క్షమాపణలు చెబుతూ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది.
ఇళయరాజాపై తమకు ఎంతో గౌరవం ఉందని, భారతీయ సినీ రంగానికి ఆయన చేసిన సేవలు... ఎందరో నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఎన్నో తరాలుగా స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయని చిత్ర బృందం పేర్కొంది. సినిమాలో ఆయనను ఉద్దేశిస్తూ ఉన్న ఒక డైలాగ్ వల్ల ఆయన బాధ పడ్డారనే విషయం తమ దృష్టికి వచ్చిందని, అందువల్ల తాము ఇళయరాజాను మనస్ఫూర్తిగా క్షమాపణలు కోరుతున్నామని తెలిపారు. ఆయనను అగౌరవపరచడం తమ ఉద్దేశం ఎంతమాత్రం కాదని స్పష్టం చేశారు. వివాదానికి కారణమైన ఆ నిర్దిష్ట సీన్లను, డైలాగులను సినిమాలోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. థియేటర్లలో ఈ రోజు నుంచే ఆ మార్పులు అమలులోకి వస్తాయని వెల్లడించారు. చలనచిత్ర పరిశ్రమలో అందరి గౌరవమే తమకు ప్రధానమని.. కాబట్టి, దయచేసి ఈ విషయాన్ని ఇంతటితో ముగించాలని కోరారు. దీనిని మరింత కాంట్రవర్సీగా మార్చి సోషల్ మీడియాలో ఎలాంటి తప్పుడు వార్తలను, ఊహాగానాలను సృష్టించవద్దని వారు వేడుకున్నారు.



# జయం రవికి మద్దతుగా సీనియర్ నటీమణులు..

కోలీవుడ్ హీరో జయం రవి తన భార్య ఆర్తి రవితో ఎదుర్కొంటున్న వైవాహిక వివాదం రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చుతోంది. తన విడాకుల ప్రక్రియ ముగిసే వరకు ఏ సినిమాలోనూ నటించనని సంచలన ప్రకటన చేశారు. తనపై బ్లాక్ మ్యాజిక్ ప్రయోగాలు జరిగాయని, మానసిక క్షోభతో రక్తం కూడా కక్కుకున్నానని ఆయన చేసిన ఆరోపణలు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో రవికి తోటి సినీ ప్రముఖుల నుండి ఊహించని మద్దతు లభిస్తోంది. తాజాగా ప్రియాంక చోప్రా కజిన్, నటి మీరా చోప్రాతో పాటు సీనియర్ నటి అంబిక కూడా రవికి సపోర్ట్‌గా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. "సౌత్ సినిమాల్లో పనిచేస్తున్నప్పటి నుండి నాకు జయం రవి తెలుసు. ఆయన ఎంతో మంచివాడు. నిరాడంబరుడు. ప్రస్తుతం ఆయన ఎదుర్కొంటున్న పరిస్థితులు చూశాక నేను చెప్పదలచుకున్నది ఒక్కటే. ప్రతిసారీ పురుషుడే తప్పు చేస్తాడనుకోవడం కరెక్ట్ కాదు. మహిళలకు అనుకూలంగా ఉన్న చట్టాలను కొంతమంది మహిళలు దుర్వినియోగం చేయడం నేను చాలా చోట్ల చూస్తున్నాను" అంటూ మీరా సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే 80వ దశకంలో చిరంజీవి, రజనీకాంత్ వంటి అగ్ర హీరోలతో నటించిన సీనియర్ నటి అంబిక కూడా రవి పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

# మెగా158 అప్‌డేట్.. రంగంలోకి 'జైలర్' సినిమాటోగ్రాఫర్



మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న కొత్త చిత్రం మెగా158 గురించి వరుస అప్‌డేట్లు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం ఈ నెల 21న పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఒక కీలక ప్రకటన చేసింది. 'జైలర్', 'డాకు మహారాజ్' వంటి విజయవంతమైన చిత్రాలకు పనిచేసిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ కార్తీక్ కన్నన్‌ను ఈ ప్రాజెక్ట్‌లోకి తీసుకున్నట్లు అధికారికంగా ప్రకటించింది. విజయ్ పుట్టినరోజున ఈ ప్రకటన చేయడం విశేషం. ఈ సినిమా కోసం మెగాస్టార్ చిరంజీవి పూర్తిస్థాయిలో సిద్ధమవుతున్నారు. ఇటీవల ఆయన జిమ్‌లో తీవ్రంగా కసరత్తులు చేస్తున్న వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. "ప్రతిరోజూ పరిమితులను అధిగమించడానికి ఒక కొత్త అవకాశం. మెగా158 కోసం నా ప్రియమైన బాబీతో మరో గుర్తుండిపోయే ప్రయాణానికి ఉత్సాహంగా, సిద్ధంగా ఉన్నాను. మే 21న ప్రారంభోత్సవం" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పాత్ర కోసం చిరంజీవి ప్రత్యేకమైన శిక్షణ తీసుకుంటూ తన శరీరాకృతిని మార్చుకుంటున్న తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది. గతంలో చిరంజీవి పుట్టినరోజున ఈ సినిమాను ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పుడు విడుదల చేసిన పోస్టర్‌లో గోడను చీలుస్తున్న గొడ్డలి, రక్తపు మరకలతో పాటు 'ది బ్లేడ్ దట్ సెట్ ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో మెగా158 పై ట్రేడ్ వర్గాల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ హై-వోల్టేజ్ ఎంటర్‌టైనర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.




# పురుష ట్రైలర్..

ఇటీవల కాలంలో కుటుంబ కథా చిత్రాలకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పుడు అలాంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది పురుష:. కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై బత్తుల సరస్వతి సమర్పణలో బత్తుల కోటేశ్వరరావు నిర్మించిన ఆ చిత్రానికి వీరు వులవల దర్శకత్వం వహించారు. పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయమవుతున్న ఆ సినిమాలో సప్తగిరి, వెన్నెల కిషోర్, కసిరెడ్డి రాజ్‌కుమార్, రాయంచ కొక్కుర, హాసిని సుధీర్, అనంత్ శ్రీరామ్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. మే 22న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. రీసెంట్ గా మేకర్స్ ట్రైలర్ ను విడుదల చేశారు. సోషల్ మీడియాలో వైరల్ గా మారిన ట్రైలర్ ఎంటర్టైనింగ్ గా సాగింది. 'బ్రహ్మచారి భర్తగా మారాలని నిర్ణయించుకున్న తర్వాత జీవితం యుద్ధభూమిలా మారుతుంది' అంటూ వెన్నెల కిషోర్ చెప్పే డైలాగ్ తో ట్రైలర్ మొదలవుతుంది. పెళ్లి తర్వాత భర్తలు ఎదుర్కొనే పరిస్థితులు సరదాగా చూపించిన తీరు ఆకట్టుకునేలా ఉంది. ముగ్గురు ప్రధాన పాత్రల జీవితాల్లో పెళ్లి తర్వాత వచ్చిన మార్పులు, భార్యాభర్తల మధ్య జరిగే గొడవలు, వాటి వల్ల వచ్చే సమస్యలను ఫన్నీగా ప్రజెంట్ చేశారు. ఇంట్లో శాంతి లేక కోర్టు వరకు వెళ్లే పరిస్థితులు హైలెట్ గా నిలిచాయి. అయితే సినిమా కేవలం కామెడీతోనే కాకుండా ఎమోషన్స్ తో కూడా నడవబోతున్నట్టు ట్రైలర్ లో స్పష్టమైంది. 'ప్రేమ ఉన్న చోట నిజాయితీ ఉంటుంది' అనే డైలాగ్ తో కథలో ఎమోషనల్ యాంగిల్ చూపించారు. 'ఎప్పుడూ నన్ను వెతుక్కుంటూ వచ్చే ప్రేమ.. ఇప్పుడు నన్ను ఒంటరిగా వదిలి వెళ్లిపోతోంది' వంటి డైలాగ్స్ ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచుతున్నాయి. దర్శకుడు వీరు వులవల వినోదాత్మకంగా తెరకెక్కించినట్లు అర్థమవుతోంది.

# భాగ్యశ్రీకి.. తమిళంలో ఇంకోటి



అందం, అభినయం రెంటితోనూ ఆకట్టుకున్నప్పటికీ.. కొందరు హీరోయిన్లకు అదృష్టం కలిసి రాదు. వరుసగా అవకాశాలు వస్తున్నా.. సినిమాలు హిట్ కావు. ముంబయి భామ భాగ్యశ్రీ బోర్సే పరిస్థితి ఇదే. ఇప్పటికే ఆమె తెలుగు, తమిళ భాషల్లో నాలుగు సినిమాలు చేసింది. అందులో తెలుగులో నటించిన సినిమాలు.. మిస్టర్ బచ్చన్, కింగ్డమ్, ఆంధ్ర కింగ్ తాలూకా. తమిళంలో 'కాంత' అనే సినిమాలో నటించింది. కానీ వీటిలో ఏదీ కమర్షియల్ సక్సెస్ కాలేదు. మిస్టర్ బచ్చన్ మినహాయిస్తే మిగతా మూడూ పర్వాలేదనిపించే సినిమాలే. కానీ ఆడలేదు. ఐతే తెలుగులో హ్యాట్రిక్ ఫ్లాపులు కొట్టినా భాగ్యశ్రీకి అవకాశాలేమీ ఆగిపోలేదు. 'లెనిన్'లో నటిస్తోంది. మరో సినిమాకు కూడా తన పేరును పరిశీలిస్తున్నారు. తమిళంలో మాత్రం 'కాంత' తర్వాత ఆమెకు బ్రేక్ వచ్చింది. ఐతే ఇప్పుడు భాగ్యశ్రీకి అక్కడా ఇంకో ఛాన్స్ లభించింది. శివ కార్తికేయన్ లాంటి స్టార్ హీరో సరసన భాగ్యశ్రీని కథానాయికగా ఎంచుకున్నారు. 'అమరన్' లాంటి బ్లాక్‌బస్టర్ తర్వాత కమల్ హాసన్ నిర్మాణంలో శివకార్తికేయన్ మరో సినిమా చేస్తున్నాడు. అదే.. సెయాన్. శివ నిర్మాణంలో 'తాయ్ కిళవి' అనే సూపర్ హిట్ సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన శివకుమార్ మురుగేశన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండడం విశేషం. ఇందులో శివ సరసన భాగ్యశ్రీ నటించబోతున్నట్లు ఇంతకుముందే వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఆ విషయం అధికారికం అయింది. 'తాయ్ కిళవి' తరహాలోనే తన రెండో చిత్రాన్ని కూడా రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో తీయబోతున్నాడు శివకుమార్. ఇలాంటి చిత్రాల్లో కథానాయికను లంగావోణీలు, చీరల్లో కొంచెం మాస్‌గా చూపిస్తుంటారు. మరి అలాంటి పాత్రలో భాగ్యశ్రీ ఎలా ఒదిగిపోతుందో చూడాలి. 'కాంత' సినిమా ఫ్లాప్ అయినప్పటికీ.. భాగ్యశ్రీ కెరీర్లో బెస్ట్ పెర్ఫామెన్స్ ఇచ్చింది. ఆమె జస్ట్ అందగత్తె కాదని, మంచి పెర్ఫామర్ అని ఈ సినిమాతో రుజువైంది. ఆ టాలెంట్ చూసే శివకార్తికేయన్ సినిమాలో ఛాన్స్ ఇచ్చినట్లున్నారు. ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com.